పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు

కలెక్టర్ ఓ.ఆనంద్

కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో పర్యాటక అభివృద్ధికి సంబంధించిన అవకాశాలను గుర్తించి పర్యాటకంగా జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్, జిల్లా పర్యాటక కౌన్సిల్ ఛైర్మన్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం నాడు కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా పర్యాటక అభివృద్ధి కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి పుష్కల అవకాశాలు ఉన్నాయన్నారు. వాటిని గర్తించి పర్యాటక రంగం అభివృద్ధికి కృషి చేయాల్సి ఉందన్నారు. గుత్తి కోట సమీపంలో కరిడికొండ 5 ఎకరాలు, ఎగువపల్లి గార్లదిన్నె 10 ఎకరాలు, గజరాం పల్లి పామిడి 1 ఎకరా, భైరవాని తిప్ప ప్రాజెక్ట్, గుమ్మగట్ట మండలం 3 ఎకరాలు స్థలం పర్యాటకంగా అభివద్ధి చేసే అవకాశం ఉందని జిల్లా పర్యాటక శాఖ అధికారి జయకుమార్ బాబు కౌన్సిల్ దృష్టికి తీసుకు వచ్చారు. వీటికి సంబంధించి ఫీజిబిలిటీ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. గుంతకల్లు, ఆత్మకూరు, కూడేరు మండలాల పరిధిలో కూడా పర్యాటక అభివృద్ధికి సంబంధిత మండలాలకు లేఖలు సిద్ధం చేయాలని సూచించారు. ఆర్కియాలజీ మ్యూజియం, పాత జిల్లా జైలు, పీస్ మెమోరియల్ హాల్, జిల్లా సైన్స్ సెంటర్, శిల్పారామంకు ప్రజలు, పిల్లలు రెగ్యులర్ గా వచ్చేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ నందు బర్డ్ వాచింగ్ ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నారని, వారి అనుసంధానంతో ఆర్కియాలజీ, డిఇఒ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా హెరిటేజ్ వాక్‌ను నిర్వహించాలన్నారు. ఇందులో అలసత్వం చేస్తే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. శిల్పారామం సందర్శనకు వచ్చే పర్యాటకులు పెరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. గుత్తి కోట ఉత్సవాలు 2026 జనవరి 24, 25వ తేదీల్లో జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం రూ.50 లక్షలు మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో ఉత్సవాలను జయప్రదం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి జయకుమార్ బాబు, జిల్లా విద్యాధికారి ప్రసాద్ బాబు, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, కమిటీ సభ్యులు సంధ్యమూర్తి, రవికాంత్ రమణ, నాగేశ్వర రెడ్డి, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, పాటుగా ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పీఎం సూర్య ఘర్ కింద 5 మోడల్ సోలార్ గ్రామాలు ఎంపిక

పీఎం సూర్య ఘర్ కింద జిల్లాలో 5 మోడల్ సోలార్ గ్రామాలు ఎంపిక అయ్యాయని, ఇందులో మంగళవారం నుంచి సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేపట్టాలని కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు కలెక్టరేట్లో ఇందుకు సంబంధంచి జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎంపికైన రాప్తాడు, నార్పల, యాడికి, ఉరవకొండ, కంబదూరు గ్రామాల్లో ప్యానల్స్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, నెడ్ క్యాప్ పీడీ శివ శంకర్, ఎల్డిఎం నరేష్ రెడ్డి, జెడ్పి సిఈఓ శివశంకర్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, డిపిఓ నాగరాజునాయుడు, డీఆర్డీఏ పీడీ శైలజ, ఏపీఎస్పీడీసీఎల్ ఏఈ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

'ఉపాధి'పై కేంద్రం కుట్రలు

- నిర్వీర్యం చేసే చర్యలు మానుకోవాలి
- కూలీల కడుపుకొడితే సహించం
- టవర్‌క్లాక్ వద్ద వామపక్షాల ధర్నా

టవర్‌క్లాక్ వద్ద ఆందోళన చేస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

గ్రామీణ ప్రాంతాల్లో పేద కూలీలకు ఆర్థిక ఆసరగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనల పేరుతో నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తోందని, అత్యంత దుర్మార్గమైన ఈ చర్యలను మానుకోవాలని వామపక్ష పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన (వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్) బిల్లును నిరసిస్తూ అనంతపురం టవర్‌క్లాక్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.నాగేంద్రకుమార్, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌యుసిఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర, సిపిఐఎంఎల్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, సిపిఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి వేమన, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు హాజరై మాట్లాడారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉపాధి హామీ పథకంపై తీవ్రమైన దాడి మొదలైదన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీర్యం చేసేందుకు మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. యూపిఏ ప్రభుత్వంలో తెచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేసి విబిజి రాంజి అనే నూతన చట్టాన్ని తీసుకురావడం దుర్మార్గంగా ఉందన్నారు. ఈ చట్టం వల్ల ఉపాధి కూలీలకు ఒరిగిందేమీ లేదన్నారు. వేతనాలు పెరుగుదల, పనిదినాలు పెంపు సవ్యంగా లేకపోవడం, సగటు వేతనం రూ.240 తగ్గించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలపై సీతకన్ను వేసిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వాలకు 40 శాతం వాటా పథకానికి కేటాయించాలని నూతన నిబంధన తేవడం చూస్తుంటే పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్రలా ఉందన్నారు. 90 శాతం కేంద్ర ప్రభుత్వం వహిస్తున్న తరుణంలోనే ఉపాధి కూలీలకు పూర్తిగా భరోసా ఇవ్వని నేపథ్యంలో 60, 40 శాతం వాటాలుగా అమలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వాలపై భారం పడి పథకం మూసివేసే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విబిజిరాంజి చట్టాన్ని వ్యతిరేకించాలన్నారు. ఈ అంశంలో కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర వాటా 10 శాతంగా ఉన్న నేపథ్యంలో ఇతర నిధులు ఇతర పథకాలకు వినియోగించుకుంటే రాష్ట్రం కొంత అభివృద్ధి చెందుతుందన్నారు. అదనంగా 30 శాతం వాటా కేటాయిస్తే ఇతర పథకాలకు కోతలు పడే ప్రమాదం ఉందని, ఈ విషయంలో టిడిపి కూటమి ప్రభుత్వం మేల్కొని విబిజిరాంజి చట్టం ఉప సంహరణకు కలిసొచ్చే రాష్ట్ర ప్రభుత్వాలను కలుపుకోవాలని పోరాటం చేయాలన్నారు. ఈ పోరాటాలకు వామపక్షాలుగా తామంతా మద్దతుగా నిలుస్తామన్నారు.

సమస్యలపై 'డప్పు'మోత మోగిస్తాం

- ఎన్నికల హామీలను అమలు చేయాలి
- కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఓ.నల్లప్ప
- బికెఎస్‌లో డప్పుకళాకారుల 3వ జిల్లా మహాసభ

డప్పుకళాకారుల జిల్లా మహాసభల్లో ప్రసంగిస్తున్న కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఓ.నల్లప్ప

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

కూటమి ప్రభుత్వం డప్పు కళాకారుల సమస్యలను పరిష్కరించకపోతే డప్పుల మోత మోగిస్తూ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తామని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓనల్లప్ప హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం మూడవ జిల్లా మహాసభలను సోమవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఎఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. మహాసభలో 18 మండలాల నుంచి 620 మంది డప్పు కళాకారులు పాల్గొన్నారు. డప్పులతో గ్రామ పంచాయితీ ఆఫీసు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అక్కడి నుంచి మహాసభల ప్రాంగణం ఎఆర్ ఫంక్షన్ హాల్‌కు చేరుకున్నారు. మహాసభల్లో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉరుముల ఒన్నూరప్ప, జి.వెంకటేశ్, జిల్లా నాయకులు జీవ రాజా కాటికాపర్ల సంఘం రాష్ట్ర నాయకులు జంగిలి రమేష్, డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కె.నాగరాజు, సిఐటియు మండల కార్యదర్శి సి.నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ.నల్లప్ప మాట్లాడుతూ డప్పు వాయిద్యంతో సమాజాన్ని మేల్కొల్పిన మొదటి వ్యక్తి డప్పు కళాకారుడు అన్నారు. పాలకులు డప్పు తర్వాత వచ్చిన అనేక వాయిద్య పరికరాలకు గుర్తింపునిచ్చి డబ్బుకళను నిర్లక్ష్యం చేసిందన్నారు. ఇలాంటి సమయంలో డప్పు కళాకారుల సంఘం ఆవిర్భవించి వారి సమస్యలపై గళం ఎత్తిందన్నారు. డప్పు కళాకారుల పింఛన్, డ్రస్సు, గజ్జల పంపిణీ, గుర్తింపు కార్డులు తదితర వాటి కోసం ఆందోళనలు చేపట్టి వాటిని సాధించిందన్నారు. ఇప్పటికీ డప్పు కళాకారులపై రాజకీయ వేధింపులు ఉన్నాయన్నారు. వాటిని విరమించుకోకపోతే డప్పు కళాకారులను సమీకరించి ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు. డప్పు కళాకారుల పింఛన్ వయస్సు 45 సంవత్సరాలకు తగ్గించాలన్నారు. ఈ కళపై ఆధారపడిన కుటుంబాలు అన్నింటికీ ఇంటి స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. సాగు భూమి ఇవ్వాలన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే డప్పు కళాకారులకు ఆన్‌లైన్ పింఛన్ ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మిక సంఘం నాయకులు ఎర్ర కొండప్ప, సుధాకర్, సాకే కుల్లాయప్ప, సుబ్రమణ్యం, నాగరాజు, నాగేంద్ర, ఐద్వా జిల్లా నాయకురాలు నడిపక్క, సాలమ్మ, చెన్నప్పతో పాటు డప్పు కళాకారులు పాల్గొన్నారు.

డప్పు కళాకారుల సంఘం నూతన జిల్లా కమిటీ ఎన్నిక

మహాసభల సందర్భంగా డప్పు కళాకారుల సంఘం నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కె.నాగరాజు, ఉపాధ్యక్షులుగా డి.సూరి, వెట్టి నరసింహులు, కార్యదర్శిగా ఎ.అంజనేయులు, సహాయ కార్యదర్శిగా ఓబయ్య, జీవరత్నంతో పాటు జిల్లా కమిటీ సభ్యులుగా ఆర్.కొండన్న, సురేష్, మేకల పెద్దన్న, వెంకటరాముడు, నాగభూషణం, శివ, పెద్దన్న, నారాయణ, మల్లికార్జున, ఆంజనేయులు, రామాంజనేయులును ఎన్నుకున్నారు.

రక్తాభిమానం.. వివాదాస్పదం..!

- వైఎస్.జగన్ జన్మదిన వేడుకల్లో మూగజీవాలు బలి
- సోషియల్ మీడియాలో వీడియోలు వైరల్
- సీరియస్‌గా తీసుకున్న పోలీసులు
- బొమ్మగానిపల్లిలో పలువురిపై కేసులు
- పోలీసుల తీరుపై వైసిపి నాయకుల ఆగ్రహం

జగన్ ఫ్లెక్సీపై రక్తాభిషేకం

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్.జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు వివాదాస్పదం అయ్యాయి. ఆదివారం నాడు నిర్వహించిన ఈ వేడుల్లో కొందరు వైసిపి శ్రేణులు అత్యుత్సాహం ప్రదర్శించి మూగజీవాలను వధించి జగన్ ఫ్లెక్సీలకు రక్తాభిషేకం చేయడం వివాదానికి దారి తీసింది. కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలం బొమ్మగానిపల్లిలో జరిగిన రక్తాభిషేకం ఘటనపై పోలీసులు స్పందించారు. మూగజీవాలను నరికి రక్తాభిషేకం చేసిన వారిపై కేసులు నమోదు చేశారు. కాగా పోలీసులు అకారణంగా వైసిపి నాయకులపై కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ ఆ పార్టీ నాయకులు పోలీసు స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు.

బ్రహ్మసముద్రం మండలం బొమ్మగానిపల్లి గ్రామంలో ఆదివారం నాడు వైసీపీ నాయకులు ప్రధాన రహదారిలో వైఎస్.జగన్, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య ఫ్లెక్సీల ముందు మూగజీవాలను కేకలు వేస్తూ నరికారు. వీటిని వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేశారు. ఇవి వైరల్ కావడంతో పోలీసులు స్పందించారు. ఈ ఘటనపై ఏకంగా డీజీపీ, డీఐజీ, ఎస్పీ కార్యాలయాల నుంచి స్పందించి స్థానిక పోలీసులతో వివరాలు సేకరించారు. డీఎస్పీ రవిబాబు ఆదేశాలతో ఎస్ఐ నరేంద్రకుమార్ సోమవారం తెల్లవారుజామున బొమ్మగానిపల్లికి వెళ్లి ఫెక్సీల వద్ద రక్తాభిషేకం చేసిన వారిని గుర్తించి అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంలో గ్రామ సర్పంచి ఆదినారాయణరెడ్డి, ఆగ్రామ వైసీపీ నాయకులు, పోలీసుల మధ్య వాగ్వావాదం జరిగింది. అయినా పోలీసులు సర్పంచితో పాటు మరో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.

అక్రమ అరెస్టలంటూ వైసీపీ ఆందోళన

వైసిపి నాయకుల అరెస్టును నిరసిస్తూ ఆ పార్టీ శ్రేణులు పట్టణ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. తమ పార్టీ అధినేత జన్మదిన వేడుకలు జరుపుకుంటే అరెస్టులు చేస్తారా అంటూ పోలీసులను నిలదీశారు. పోలీసులు, వైసీపీ నాయకులు, బాధిత కుటుంబ సభ్యుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరగడంతో ఉద్రిక్తతకు దారితీసింది. ఉద్రిక్తతల మధ్య నిందితులను పోలీసులు జూనియర్ సివిల్ జడ్జివద్ద హాజరు పరిచారు. కేసు వివరాలు పరిశీలించిన జడ్జి నిందితులకు బెయిల్ మంజూరు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పోలీసు స్టేషన్ వద్ద వైసిపి శ్రేణుల ఆందోళన

ఇలాంటి వాటిని ఉపేక్షించం : డీఎస్పీ రవిబాబు

నాయకుల జన్మదిన వేడుకలను ఎవరికీ అభ్యంతరం లేకుండా జరపుకోవాలని, అలాకాకుండా హింసను ప్రేరేపించేలా చేస్తే ఉపేక్షించమని డీఎస్పీ రవిబాబు తెలిపారు. సోమవారం ఆనడు పట్టణ స్టేషన్‌లో సిఐ హరినాథ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. బొమ్మగానిపల్లిలో వైసీపీ నాయకులు వ్యవహరించిన తీరు అత్యంత అభ్యంతర కరంగా ఉందన్నారు. బహిరంగ ప్రదేశంలో మూగ జీవాలైన గొర్రెలు, పొట్టేళ్లను బలిచేసి రక్తతర్పణం చేసిన విధానం సరికాదన్నారు. గ్రామంలో భయాందోళనకు గురి చేసిన ఈ ఘటనపై కేసు నమోదు చేశామన్నారు. ఇందులో ఇప్పటి వరకు ఆరుమందిని ఆదుపులోకి తీసుకున్నామని చెప్పారు. శాంతి భద్రతలకు విఘాదం కలిగేలా వ్యవహరిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు.

డిఐజి డా॥షెముషికి పుష్పగుచ్చం అందిస్తున్న పోలీసులు

25, 26వ తేదీల్లో ఉచిత వైద్యశిబిరం

అనంతపురం : భగత్ సింగ్ ఆటో డ్రైవర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో ఈ నెల 25, 26వ తేదీల్లో సప్తగిరి సర్కిల్, పాత రజని బార్ అండ్ రెస్టారెంట్ శ్రీ చక్ర కంటి ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం జరగనుంది. డాక్టర్ ఈశ్వర్ రావు, ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్స్, వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా కంటి పరీక్షలు చేయనున్నారు. డాక్టర్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో బిపి, బ్లడ్ షుగర్, నరాల పరీక్ష చేస్తారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వైద్య శిబిరం కొనసాగనుంది.

పోలీసు శాఖకు మంచిపేరు తెద్దాం

కానిస్టేబుళ్ల శిక్షణ ప్రారంభంలో డిఐజి డా॥షెముషి

ప్రజాశక్తి-అనంతపురం

పోలీసు శాఖకు మంచి పేరు తెచ్చేలా ప్రతి ఒక్కరూ శిక్షణను పూర్తి చేసుకుని బయటకు వెళ్లాలని డిఐజి డా॥షెముషి శిక్షణ కానిస్టేబుళ్లకు పిలుపునిచ్చారు. అనంతపురం పోలీసు శిక్షణ కళాశాలలో ఎస్‌సిటి పోలీస్ కానిస్టేబుల్స్ (సివిల్)కు 9 నెలల శిక్షణను సోమవారం నాడు అనంతపురం రేంజ్ డిఐజి డా॥షెముషి ప్రారంభించారు. విశాఖపట్నం, ప్రకాశం, పశ్చిమ గోదావరి, గుంటూరు, విజయవాడ సిటీ, ఎస్‌పిఎస్ నెల్లూరు జిల్లాలకు చెందిన మొత్తం 692 మంది శిక్షణ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిఐజి షెముషి శిక్షణ కానిస్టేబుళ్లను ఉద్దేశించి ప్రసంగించారు. పోలీస్ శాఖలో హోదాలు వేర్వేరుగా ఉన్నా యూనిఫారం, పోలీస్ చిహ్నం (లోగో) అందరికీ ఒకేలా ఉంటుందన్నారు. పోలీస్ శాఖలో కానిస్టేబుల్ వ్యవస్థ ప్రజలకు మొదటి సంప్రదింపు కేంద్రం అన్నారు. కానిస్టేబుల్ విధులు కేవలం నేరాల నిరోధకానికి మాత్రమే పరిమితం కాకుండా ప్రజల శాంతి భద్రతలు, ప్రజా ప్రశాంతతకు దోహదం చేయాలన్నారు. కులం, మతం, వర్గం వంటి అన్ని భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ సమానంగా చూడాల్సిన బాధ్యత పోలీసుపై ఉందన్నారు. క్రమశిక్షణతో మెలిగి పోలీసు శిక్షణను పూర్తి చేసుకోవాలని సూచించారు. అవినీతికి దూరంగా ఉంటూ నిజాయితీగా విధులు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జె.మల్లికార్జున వర్మ, పోలీస్ ట్రైనింగ్ సెంటర్ వైస్ ప్రిన్సిపల్ ఆర్.వాసుదేవన్, డీఎస్పీలు వై. హరినాథ రెడ్డి, అల్లాబకాష్, వై.రవీంద్రనాథ రెడ్డి, ఎం.సూర్యనారాయణతో పాటు పిటిసి, డిటిసి శిక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

నగరంలో శాంతిభద్రతలను కాపాడాలి

సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి

సిఐతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

నగరంలో పెట్రేగుతున్న అసాంఘిక శక్తులను నియంత్రించి శాంతిభద్రతల కాపాడాలని సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అజయ్ అనే యువకుడు అనంతపురం రెండవ పట్టణ సిఐ శ్రీకాంత్‌పై దాడి చేయడాన్ని సిపిఎం నగర కమిటీ తరుపున తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అసాంఘిక శక్తులు వ్యవహరించడం ఆందోళనకరంగా ఉందన్నారు. దేవరకొండ అజయ్ ఉన్మాదిలాగా కత్తులతో పొడుస్తూ మాన, ప్రాణాలను హరించే చర్యలకు పాల్పడటం కలిచివేస్తోందన్నారు. ఇందే సమయంలో సిఐపై దాడికి పాల్పడడం మరింత ఆందోళనను కలిగిస్తోందన్నారు. నగరంలో రోజురోజుకి అల్లరి మూకలు పేట్రేటిపోతున్నాయని, వీటిని నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నగరంలో గంజాయి మాదకద్రవ్యాలు, మద్యం విచ్చలవిడిగా వినియోగం జరుగుతోందని, వాటిని తీసుకుంటున్న వారు ఉన్మాదుల్లా మారి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. సిఐపై జరిగిన దాడి కేసులో రాజకీయ జోక్యం చేసుకోకుండా నిందితుడికి శిక్షపడేలా పోలీస్ యంత్రాంగంతో పాటు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ యంత్రాంగం కషి చేయాలన్నారు. అసాంఘిక శక్తులను అణచివేసే విషయంలో జిల్లా పోలీసు యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలని కోరారు.

సిఐ శ్రీకాంత్‌కు సిపిఎం పరామర్శ

అసాంఘిక వ్యక్తి అజయ్ దాడిలో గాయపడిన అనంతపురం రెండవ పట్టణ సిఐ శ్రీకాంత్‌ను సిపిఎం నాయకులు పరామర్శించారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యి హౌసింగ్ బోర్డులోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సిఐను సిపిఎం నాయకులు కలిసి మాట్లాడారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.రామిరెడ్డి, ఎస్.నాగేంద్రకుమార్, జిల్లా కమిటీ సభ్యులు ముత్తుజా, గోపాల్, మసూద్, రామాంజినేయులు సిఐను కలిసి మాట్లాడారు. ఇలాంటి ఘటనకు పాల్పడిన అజయ్‌ను చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని సిపిఎం నాయకులు సిఐ దృష్టికి తీసుకెళ్లారు.

నిర్ణీత గడువులోగా అర్జీలకు పరిష్కారం : కలెక్టర్

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

వివిధ సమస్యలపై ప్రజలు అందించే అర్జీలను పరిశీలించి నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ రెవెన్యూ భవనంలో సోమవారం నాడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఎ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామ్మోహన్, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మతో పాటు ఆయా జిల్లా అధికారులతో కలిసి 385 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను గడువులోపు పరిష్కరించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. అర్జీదారుడు సంతప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. అర్జీలను పెండింగ్ లేకుండా, బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బాలల బీమా చెక్కులు పంపిణీ

విద్యుత్ షాక్‌తో చనిపోయిన ఇద్దరు పిల్లల తల్లిదండ్రులకు అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సమగ్ర శిక్ష అభియాన్ శాఖ ఆధ్వర్యంలో బాలల బీమా ఇన్సూరెన్స్ చెక్కులను కలెక్టర్ ఓ.ఆనంద్ సోమవారం పంపిణీ చేశారు. గుమ్మఘట్ట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన 10వ తరగతి చదివే కార్తీక్, కళ్యాణదుర్గం మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన 1వ తరగతి అభినయశ్రీ కొద్దిరోజుల క్రితం విద్యుత్ షాక్‌తో చనిపోయారు. వారి తల్లిదండ్రులకు బాలలకు బీమా కింద ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఎపిసి శైలజ, ఎస్ఎస్ఎ సిఎంఓ చంద్రశేఖర్, సూపరింటెండెంట్ పెద్దయ్య, సీనియర్ అసిస్టెంట్ ఉమి సల్మా పాల్గొన్నారు.

బీమా చెక్కు అందిస్తున్న కలెక్టర్

నార్పల, రాప్తాడు, యల్లనూరు, యల్లనూరు మండలాల్లో వినతిపత్రాలను అందజేస్తున్న వామపక్షాల నాయకులు

'ఉపాధి' నిర్వీర్యం చర్యలు తగదు

వామపక్షాల ఆధ్వర్యంలో వినతులు

ప్రజాశక్తి-నార్పల

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్పును వెంటనే రద్దు చేయాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మండల కేంద్రంలోని కార్యాలయంలో తహశీల్దార్ ప్రకాష్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2005లో మహాత్మా గాంధీ పేరుతో వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని ఇప్పుడు జి రాంజీ పేరు మార్చడం బాధాకరమన్నారు. వెంటనే కేంద్రం స్పందించి పేరు మార్పును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నడిమిదొడ్డి ప్రభాకర్, నాగన్న, రామాంజి, కేసేపల్లి రామాంజనేయులు, ఎర్రినాగప్ప, సిపిఐ నాయకులు గంగాధర, నాగరాజు, సూర్యనారాయణ, లలిత, సంజీవరాయుడు, వెంకటరాముడు, శ్రీనివాసులు, శివకృష్ణయ్య, రామాంజనేయులు, నారాయణప్ప, అల్తాఫ్, పెద్దపెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడు : మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని జీ రాంజీ పేరుతో మార్చొద్దని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మండల కేంద్రంలో ధర్నా నిర్వహించి ఎంపిడిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాప్తాడు ప్రాంతీయ కమిటీ సభ్యులు పోతులయ్య, సుబ్బిరెడ్డి, పవన్, నందకుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యల్లనూరు : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్పును ఉపసంహరించుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాముకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిపిఎం మండల అధ్యక్షులు గాలి రమేష్, సూరి, ఓబులేసు, అలివేలమ్మ, ఉత్తప్ప, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం టౌన్ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును రద్దు చేసి జీరాంజీ పేరుగా మార్చడం బాధాకరమని సిపిఐ నాయకులు అన్నారు. జీరాంజీ పేరును ఉపసంహరించుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలో పట్టణంలో ఆర్‌డిఒ వసంతబాబుకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిపిఐ నాయకులు గోపాల్, ఆంజినేయులు, బుడేన్, ఈరన్న, చిక్కన్న, వ్యవసాయ కార్మిక సంఘం తాలుకా నాయకుడు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

యాడికి : మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో వామపక్షాల నాయకులు సోమవారం గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి జీవో కాపీలను దహనం చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బషీర్, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్‌రఫీ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, చేనేత మండల కార్యదర్శి బండ రాఘవ, సిపిఎం నాయకులు మోహన్, నారాయణస్వామి, సిపిఐ నాయకులు గరిడీ శివన్న, నబిరసూల్, రామసుబ్బారెడ్డి, శ్రీనివాసులు, పెద్దరాజు, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : జిరామ్ జి పేరుతో తెచ్చిన కొత్తచట్టాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కార్యాలయంలో తహశీల్దార్ శేషారెడ్డి, ఎపిఒ భాగ్యలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిపిఎం నాయకులు భాస్కర్, సూర్యప్రకాష్, సుంకన్న, రామాంజనేయులు, పుల్లయ్య, వెంకట చెలిమి ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

డి.హీరేహాల్ : ఉపాధి హామీ చట్టం పేరు మార్పును ఉపసంహరించుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్, ఎంపిడిఒకు వినతిపత్రాలు అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి ఎన్.లోకేష్, మండల కార్యవర్గ సభ్యులు ఎం.మల్లికార్జున, నాగరాజు, నాగేష్, రాజు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు : ఉపాధి హామీ చట్టం పేరును మార్చడాన్ని నిరసిస్తూ సోమవారం సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండల కేంద్రాల్లోని తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.కృష్ణమూర్తి, బాలరంగయ్య, ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి, సిపిఎం వజ్రకరూరు మండల కన్వీనర్ విరూపాక్షి, మండల కమిటీ సభ్యులు సిద్ధప్ప, సుధాకర్, మల్లికార్జున, పెద్దన్న, కౌలు రైతుసంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వెంకటేషులు, సిపిఐ నియోజకవర్గ నాయకులు చిన్న రాయుడు, మండల నాయకులు సుల్తాన్, సీనియర్ నాయకులు గన్నే మల్లేషప్ప, పురిడి తిప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : ఉపాధి హామీ చట్టం బిల్లును వ్యతిరేకిస్తూ సోమవారం గుత్తిలో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. స్థానిక పట్టణంలోని గాంధీ కూడలిలో సిపిఎం, సిపిఐ నాయకులు కళ్ళకు గంతలు కట్టుకుని మోకాళ్లపై నిల్చొని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వి. నిర్మల, సిపిఐ మండల కార్యదర్శి జి.రామదాసు మాట్లాడుతూ ఉపాధికి కూలీల హక్కులను కాలం రాస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025 ఉపాధి హామీ బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు. ఉపాధి హామీ బిల్లు విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలన్నారు. లేనిపక్షంలో ఉపాధి కూలీలతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎం.మల్లేష్, అధ్యక్షుడు చందు, ఐద్వా మండల కార్యదర్శి ఎన్.రేణుక, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్, సిపిఎం నాయకులు వన్నరమ్మ, జయమ్మ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్ యాదవ్, సిపిఐ డివిజన్ కార్యదర్శి రమేష్, నాయకులు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ భారత టేబుల్ టెన్నిస్ పోటీలకు అనంత మెడికో

పలువురి అభినందనలు

మెడికోను అభినందిస్తున్న మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్

ప్రజాశక్తి-అనంతపురం

దక్షిణ భారత అంతర విశ్వవిద్యాలయాల టేబుల్ టెన్నిస్ పోటీలకు అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల మెడికో యుఎస్.ఆరుష్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం తరుపున ద్వితీయ స్థానంలో ఎంపికైంది. ఈ సందర్భంగా స్థానిక మెడికల్ కళాశాలలో ప్రిన్సిపల్ విజయశ్రీ మెడికో ఆరుష్‌ను అభినందించారు. ఈ సందర్భంగా విజయశ్రీ మాట్లాడుతూ అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి దక్షిణ భారతదేశంలోని ఉత్తమ ఆటగాళ్ల అవార్డులు సాధించాలని ఆకాక్షించారు. అభినందించిన వారిలో మెడికల్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం.నరసింహ నాయక్, తదితరులు ఉన్నారు.

24న కౌన్సిల్ ప్రత్యేక సమావేశం

రాయదుర్గం : రాయదుర్గం పురపాలక సంఘం సాధారణ, ప్రత్యేక సమావేశాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు పురపాలక సంఘం అధ్యక్షులు పొరాళు శిల్ప సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పురపాలక సంఘం 2026- 27 ఆర్థిక సంవత్సరం బడ్జెట్, మధ్యాహ్నం సాధారణ సమావేశం ఉంటుందన్నారు. పాలకమండలి సభ్యులందరూ సమావేశానికి హాజరుకావాలని కోరారు.

అరటి కవర్ల కోసం దరఖాస్తు చేసుకోండి

నార్పల : అరటి కాయలకు కవర్లు వేసుకోవడానికి ఆసక్తి ఉన్న రైతులు కవర్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యానాధికారి నెట్టికంటయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యాన శాఖ ద్వారా అరటికాయలకు కవర్ల వేయడానికి ఎకరాకు రూ.10వేల చొప్పున అందజేస్తున్నట్లు తెలిపారు. కావున ఆసక్తి ఉన్న రైతులు సమీప రైతు సేవాకేంద్రంలోగానీ, ఉద్యాన అధికారి సెల్.80083 74669ను సంప్రదించాలని కోరారు.

వేగంగా సీసీ రోడ్ల నిర్మాణం పనులు

ప్రజాశక్తి-యాడికి

మండలంలో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణం పనులు వేగవంతంగా సాగుతున్నాయని టిడిపి మండల అధ్యక్షులు దడియాల ఆదినారాయణ, జనసేన మండల అధ్యక్షులు కోడి సునీల్‌కుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షులు తిరంపురం నీలకంఠ, విజన్ స్కూల్ విద్యాసంస్థల అధినేత విశ్వనాథ్ అన్నారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలోని వెంగమనాయుడు కాలనీలో నిర్మిస్తున్న సిసి రోడ్ల పనులను నాయకులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గుత్తేదారులు శరవేగంగా పనులు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహమ్మద్‌రఫీ, వంకం నాగరాజు, హాజీపీరా, హాజీమస్తాన్, సెల్‌పాయింట్ చాంద్‌బాషా, ఫైబర్ చందు, కోటవీధి షెక్షా, జాకిర్‌హుస్సేన్, పెద్ద వలి, మధు ఆచారి, నాగభూషణం, సోమ రాజేష్, మల్లి, చంటి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

తిరుపతి ఈస్ట్ పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐగా పని చేస్తున్న కంబదూరు మండలం ఎర్రబండ గ్రామానికి చెందిన రామాంజినేయులు పేద విద్యార్థులకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్‌ను పంపించి తన ఉదారత్వాన్ని చాటుకున్నారు. ఈమేరకు సోమవారం పట్టణంలోని మారెంపల్లి గిరిజన గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు 25 మందికి మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మసూద్‌వలీ, సబ్ డివిజనల్ ఎస్సీ, ఎస్టీ కమీటీ మానిటరింగ్ కమీటీ సభ్యుడు మోహన్, తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందుకున్న విద్యార్థులు

కౌలు రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలి

కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగారెడ్డి,బాల రంగయ్య

ప్రజాశక్తి-వజ్రకరూరు



వినతిపత్రం అందజేస్తున్న కౌలు రైతుసంఘం నాయకులు

ఎలాంటి షరతులు లేకుండా కౌలు రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగారెడ్డి, బాలరంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం విడపనకల్ మండల కేంద్రంలో కెనరా బ్యాంకు ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కౌలు రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఆర్‌బిఐ నిబంధనల మేరకు ప్రతి కౌలు రైతుకూ రూ.1.60 లక్షల పంట రుణాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎకరాకు ముందస్తు కౌలు చెల్లించి వ్యవసాయ పనులు చేస్తున్నారన్నారు. అనంతరం బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుసంఘం ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శి వెంకటేశులు, సిపిఐ నాయకులు చినరాయుడు, కౌలు రైతులు వనజాక్షి, వేలుపుమడుగు, కొత్తకోట, పెంచలపాడు, ఆర్.కొట్టాల, హవలిగి కౌలు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

చదువుకు వయసుతో సంబంధం లేదు

వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-నార్పల

చదువుకు వయస్సుతో సంబంధం లేదని.. ప్రతిఒక్కరూ అక్షర జ్ఞానం కలిగి ఉండాలని వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు వెంకటేశ్వర్లు అన్నారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని ఉయ్యాలకుంట కాలనీలో ఏర్పాటు చేసిన అక్షర కేంద్రాలను వెంకటేశ్వరు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నారు. చదువుకు వయసుతో సంబంధం లేదని ఊరుకోవడం వల్ల లోకజ్ఞానం రావడంతో పాటు మన జీవన విధానం కూడా మార్పు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యాశాఖ సూపర్‌వైజర్ ఉషారాణి, వెలుగు ఎపిఎం తిప్పమ్మ, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు వెంకటేశ్వర్లు

గోవిందంపల్లి పంచాయతీని విడదీయొద్దు..

పంచాయతీ ప్రజల ఆందోళన

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

ఆందోళన చేస్తున్న గోవిందంపల్లివాసులు

మండలంలోని గోవిందంపల్లి పంచాయతీని విడదీయొద్దని పంచాయతీ ప్రజలు ఎంపిడిఒ కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గోవిందంపల్లి సర్పంచు రామలక్ష్మమ్మ మాట్లాడుతూ మండలంలోని గోవిందంపల్లి పంచాయతీలో గోవిందంపల్లి, బద్రంపల్లి, బోయ కొట్టాల, రాఘవేంద్ర కాలనీ ఉన్నాయన్నారు. అయితే పంచాయతీ తీర్మానం లేకుండా కొంతమంది పంచాయితీని విడదీయాలని ఎంపిడిఒ కార్యాలయంలో అర్జీలు ఇవ్వడం బాధాకరమన్నారు. ఇందుకు ఎంపిడిఒ సాల్మన్ స్పందిస్తూ వారు అర్జీ ఇచ్చారని.. మీరు కూడా ఫిర్యాదు చేస్తే రెండు ఫిర్యాదులను ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. వారి ఆదేశాల ప్రకారమే పంచాయతీని విభజించాలా.. వద్దా.. అనేది నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ గ్రామ ప్రజలు ముసలన్న, అంకె నరేష్, పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL. DISTRICT JUDGE: ANANTAPURAMU
G.W.O.P No: 62/2025
(In the Matter of appointment of guardians to the person and property of minor child C.Harshiya Ashmath, aged 14 years and Permission to sell the property)
Between:
C.Raheman, S/o C.Imam Khaseem, D.No:4-249b, Marthadu, Garladinne, Anantapuram Dist ...Petitioner
And
Nill. ...Respondent

ప్రకటన
ఇందుమూలంగా యావన్మందికి తెలియచేయడమేమనగా పైకేసులో మైనరు అయిన సి.హర్షియా అస్మత్ కు సంబందించిన భాగము ఆస్తిని అమ్ముటకు పై కోర్టులో అర్జీదారుడు అర్జీదాఖలు చేసియున్నారు సదరి కేసు 23-01-2026 తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు ఎవరికైన ఎటువంటి అక్షేపణలు ఉన్నచో స్వతహాగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై, తెలుపుకొనవలెను లేనియెడల పై కేసు అర్జీదారుడు పరంగా తీర్మానించురని తెల్పడమైనది.

SCHEDULE
Property Situated with in RD of Anantapuramu SRD of Anantapuramu and Anantapuramu Rural Mandal and Marthadu Village Polam, Garladinne Mandal, Babu-Govt kushki, Sy.No. 119/2A2B2 paiki East-west:10 feet or 3.04 Meters, North-South:32 feet or 9.75 Meters Plot. Bounded by East:Open site of Beldhari Khaseem, South: Rastha, West: Open Site of Nadipenna, North:Road.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
B.NAGARAJU, M.KULLAYAPPA,
Advocates, Anantapuramu, Cell:- 9849677959

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయడము ఏమనగా నా క్లయింట్ అయిన పి. నాగరాజు, తండ్రి: లేట్ పి. పుల్లప్ప, డోర్ నెం.7-243-2, ఆదర్శనగర్, అనంతపురము టౌనులో నివాసముంటున్న ఇతని ఆస్తికి సంబంధించిన డాక్యుమెంటు తేది: 11.11.2005 గల డాక్యుమెంటు ఈయన వి. పద్మజ గారి నుండి విక్రయం పొంది విక్రయ దస్తావేజు డాక్యుమెంటు నెం. 14527/2005 పొందివున్నారు. సదరు సేల్ డీడ్ (డాక్యుమెంటు) పోయినది, సదరు విషయము అనంతపురము జిల్లా రాప్తాడు మండలము పోలీస్ స్టేషనులో కంప్లయింట్ ఇవ్వడం జరిగినది. కావున పై తెలిపిన సేల్ డీడ్ డాక్యుమెంటు నెం. 14527/2005 ఎవరికి దొరికినను క్రింద తెలిపిన అడ్రస్‌కు కాని లేదా పైన తెలిపిన నా క్లయింటుకు తెచ్చిఇవ్వగలరు.
షెడ్యూలు
అనంతపురము జిల్లా ఆర్.డికి మరియు అనంతపురము ఎస్.ఆర్. డికి చెందిన అనంతపురము రూరల్ పంచాయితీ ఏరియాలో సర్వే నెం. 356, ఎ॥లు 9.33 పైకి, ఎ॥లు 0.05, ప్లాటు నెం. 5లో వుండబడిన ఖాళీ స్థలము.
కొలతలు:
తూర్పు:పడమర:66 అడుగులు ఉత్తరము: దక్షిణము 33 అడుగులు (242 చదరపు గజములు)
చెక్కుబంది:
తూర్పు: రోడ్డు, దక్షిణము : ప్లాటు నెం. 4,పడమర: సర్వే నెం. 354 జమీను, ఉత్తరము : ప్లాటు నెం.6
పై పేర్కొన్న ఆస్తికి సంబంధించిన అసలు పత్రాలు ఎవరివద్దనైనా వున్నట్లయితే లేదా పై ఆస్తిపై ఎవరికైనా, ఏ సంస్థకైనా హక్కులు, దావాలు, అభ్యంతరాలు లేదా ప్రయోజనాలు ఉన్నట్లయితే వారు తగిన ఆధార పత్రాలతో సహా ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 5 రోజులలోపు క్రింద తెలిపిన చిరునామా నందు సంప్రదించవలసినదిగా తెలియజేయడమైనది. నిర్దిష్ట కాలవ్యవధిలో ఎటువంటి అభ్యంతరాలు అందనిచో పై ఆస్తిపై ఎటువంటి మూడవ పక్ష హక్కులు లేనట్లుగా భావించి ఆస్తి యజమాని సర్టిఫైడ్ కాపీలు పొందుటకు మరియు చట్టబద్ధంగా ఆస్తిని వినియోగించుటకు హక్కుదారుడై వుంటాడు. ఎటువంటి అభ్యంతరాలు లేదా దావాలు పరిగణనలోనికి తీసుకోబడవు.
చిరునామా: ఎస్. మధుసూదన్,అడ్వకేట్,
డోర్ నెం. 6-2-353, కొవ్వూర్‌నగర్, అనంతపురము,
సెల్:9059035315

విద్యార్థులు మేధాశక్తిని పెంచుకోవాలి

గణితశాస్త్ర దినోత్సవంలో వక్తలు

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

శారీరక శ్రమ కంటే మేధస్సు చాలా విలువైనదని.. విద్యార్థులు మేధాశక్తిని పెంచుకోవాలని విప్ కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రపంచం ఖగోళ శాస్త్రాన్ని తెలుసుకోక ముందే ఆర్యభట్టు చూడగలిగారన్నారు. చిన్న చిన్న పనులు చేస్తూ జీవనం సాగించే పలువురు వారి తెలివితేటలను అందులోనే కేంద్రీకరించి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందారన్నారు. కేవలం ఐదు, పది సంవత్సరాల్లోనే వేలకోట్ల ధనాన్ని ఆర్జించిన వ్యక్తులు మన ముందు ఉన్నారన్నారు. అలాంటి వారి జీవన విధానం, గమనం, పడ్డ కష్టాన్ని అధ్యయనం చేయడం వల్ల అనేక విషయాలు తెలుసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంతు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం : స్థానిక ఎస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో వైస్‌ఛైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి అధ్యక్షతన గణిత విభాగం ఆధ్వర్యంలో సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్‌ఎవి.ప్రసాద్ మాట్లాడుతూ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజు సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. గణితం శాస్త్రం అన్నిశాస్త్రాలకు తల్లిలాంటిదన్నారు. గణిత శాస్త్రం లేకుండా ప్రపంచం ఏ రంగాలలోనూ ముందంజ వేయలేదన్నారు. గణితంతో సమస్యలను అధిగమించి, పరిష్కరించి అన్ని సాంకేతిక రంగాల్లో వినూత్న మార్పులు తీసుకొస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎఒ శ్రీనాథ్, గణిత శాస్త్ర విభాగం అధ్యాపకులు సి.రవికుమార్, నరేష్‌కుమార్, గురుప్రసాద్, శివతేజ, నాజ్మాబేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

తాడిపత్రి : గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని విజయనగర్ కాలనీలో ఉన్న పద్మవాణి స్కూల్‌లో పాఠశాల కరస్పాండెంట్ నాగ పీరయ్య అధ్యక్షతలన శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ చిన్నతనం నుంచే గణితంలో పరిశోధనలు చేయాలని మేధాశక్తిని పెంచుకున్నారన్నారు. అలాంటి ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం గణిత ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఇందులో దాదాపు 90 గణిత నమూనాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహబూబ్‌బాషా, గణిత ఉపాధ్యాయులు బాలదస్తగిరి, నాగపరమేశం, లక్ష్మిదేవి, షానవాజ్ జేగం, జోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం : పట్టణంలోని ఇటుకలపల్లి సమీపంలో ఉన్న అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ రకాల నమూనాలు, చార్ట్‌లు, క్విజ్ పోటీలు, గణిత పజిల్స్ ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ అనంత రాముడు, వైస్‌ఛైర్మన్ రమేష్‌నాయుడు, సిఎఒ నరసింహారావు, ప్రధానోపాధ్యాయురాలు శాలిని, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురంలోని 3వ రోడ్డులో ఉన్న సాయివిజ్ఞాన్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు నమూనాలను ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎస్‌వి యూనివర్శిటీ ప్రొఫెసర్ వివి.మునిస్వామి, పాఠశాల డైరెక్టర్లు ఎంపి.శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, ప్రధానోపాధ్యాయులు జి.లావణ్యరామ్, తదితరులు పాల్గొన్నారు.

రుద్రంపేట రోడ్డులోని పివికెకె ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్)లో హ్యుమానిటీస్, సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ పల్లె కిషోర్, జెఎన్‌టియు గణిత శాస్త్ర విభాగం ఆచార్యులు కె.జయలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ బండి రమేష్‌బాబు, కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ దీప్తి జోర్డాన, హ్యుమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి నరసప్ప, తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : మండల కేంద్రంలోని సన్‌రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ మారెన్న అధ్యక్షతన జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల గణిత నమూనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 హరికృష్ణ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సిరిపురం నాగరాజు, పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయులు సంధ్య, శైలజ, భారతి, రషీద, మమత, నాగవేణి, మాలశ్రీ, శిరీషా, ఎర్రిస్వామి, నవీన, అంజలి, తదితరులు పాల్గొన్నారు..

విద్యార్థినులతో మాట్లాడుతున్న విప్ కాలవ శ్రీనివాసులు

గుత్తి : గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని పెన్నర్ల భవనంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటాన్ని పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎపి రాష్ట్ర పెన్నర్ల సంఘం కోశాధికారి జెన్నే కుళ్లాయిబాబు, ఉపాధ్యక్షురాలు స్వర్ణాంబ, నాయకులు ఫక్రుద్దీన్, శామ్యూల్, నారాయణరెడ్డి, చిన్నారెడ్డి, నారాయణశెట్టి, దేవదాసు, విజయభాస్కర్‌రెడ్డి, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని బేతాపల్లి గ్రామంలో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రంగనాథ్ అధ్యక్షతన జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓబులపట్టి సులోచన శివప్రసాద్ సాధన రవీంద్రనాథ్ రెడ్డి నరేంద్రనాథ్ గౌడ్, నిరుపమ, రామకష్ణయ్య, విజయ కుమారి, నాగరాజు, రత్నకుమారి, సురేష్, నవీన, లక్ష్మీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు : శెట్టూరు మండలం దొడగట్ట గ్రామంలోని అంబేద్కర్ సర్కిల్‌లో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు రాజన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : గణితశాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండలంలోని రోటరీపురం వద్ద ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్‌ఆర్‌ఐటి)లో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస రామానుజన్ ఇంటెలిజెన్స్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.బాలకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ రంజిత్‌రెడ్డి, హ్యుమానిటీస్ అండ్ సైన్సెస్ అధిపతి జె.గురు సిద్ధప్ప, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యాడికి : మండల కేంద్రంలోని విజన్ హైస్కూల్‌లో గణితశాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విజన్ విద్యాసంస్థల అధినేత విశ్వనాథ్, ఉపాధ్యాయులు అమర్ శేఖర్ కోటి, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల గణిత నమూనాలను పరిశీలిస్తున్న పద్మవాణి స్కూల్ కరస్పాండెంట్ నాగపీరయ్య

సాయివిజ్ఞాన్ పాఠశాలలో నమూనాలను వివరిస్తున్న విద్యార్థినులు

నేరాలు ఘోరాలు

అంతర్‌రాష్ట్ర దొంగలు అరెస్టు

నిందితుల వివరాలను వెల్లడిస్తున్న పోలీసులు

బెలుగుప్ప : స్థానిక గుండ్లపల్లి క్రాస్ వద్ద అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు ఎస్ఐ శివ, ట్రైనింగ్ ఎస్సై మహేష్ తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు.. దావణగేరి జిల్లా జగులూరు తాలూకా చిక్కేహల్లి గ్రామానికి చెందిన శివప్ప అలియాస్ మజ్జిగ శివన్న, కుంటున్న అలియాస్ అంజన్నను అరెస్టు చేసినట్లు తెలిపారు. వంశీ, చిదియా, అర్జున్ అలియాస్ గోపాల్ పరారీలో ఉన్నారని వివరించారు. వీరు ఒక ముఠాగా ఏర్పడి గ్రామ శివారులో గుడిసెలు వేసుకుని పగటిపూట గ్రామాల్లో యాచక వృత్తి చేస్తూ తాళం వేసి ఇండ్లను గుర్తించి రాత్రి సమయాల్లో ఊర్లోకి వచ్చి, తాళాలు వేసిన ఇండ్లలో చోరీకి పాల్పడుతున్నారన్నారు. ఇందులో భాగంగానే బెలుగుప్ప మండలం నరసాపురం, యలగలవంక తండా, రామసాగరంతోపాటు కళ్యాణదుర్గం ప్రాంతాల్లో చోరీలు చేశారన్నారు. ఈనేపథ్యంలో నిందితులను గుండ్లపల్లి క్రాస్ వద్ద అదుపులోకి తీసుకుని బంగారం 34 గ్రాములు, వెండి 15 తులాలు, రూ.1.40లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ రాందాస్, పోలీస్ సిబ్బంది మహమ్మద్, శివ, ముక్కన్న, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

గుత్తి : మండలంలోని తొండపాడు గ్రామానికి చెందిన మహిళ సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాలిల మేరకు.. గ్రామానికి చెందిన లావణ్య కొన్నినెలలుగా అనారోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలతో బాధపడుతుండేది. ఈ క్రమంలో పలు ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకున్నా వ్యాధి నయం కాలేదు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఇంట్లో ఎవరూ లేని సమయంలో విష ద్రావకం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అపస్మారక స్థితిలో పడి ఉన్న ఆమెను గమనించిన కుటుంబసభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పాలవ్యాన్..కారు ఢీ.. ఇద్దరికి గాయాలు

దెబ్బతిన్న వ్యాను, కారు

యల్లనూరు : మండల పరిధిలోని తిమ్మంపల్లి పెట్రోల్ బంకు సమీపంలో సోమవారం అంగన్వాడీ కేంద్రాలకు పాలు పంపిణీ చేసే వ్యాన్.. ఓ కారు ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసులు.. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మండల పరిధిలోని బొప్పేపల్లి గ్రామానికి చెందిన హసీనా, భర్త మహబూబ్‌బాషాతో కలిసి కారులో తాడిపత్రి నుంచి బొప్పేపల్లికి వస్తుండగా ఎదురుగా వచ్చిన అంగన్వాడీ కేంద్రాలకు బాలమృతం తరలించే వ్యాను వచ్చి ఢీకొంది. దీంతో భార్యాభర్తలు గాయపడ్డారు. వీరిలో హసీనాకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు తిమ్మంపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అనంతరం తాడిపత్రికి తరలించినట్లు వైద్యాధికారి కీర్తన తెలిపారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న సిఐటియు నాయకులు, హమాలీలు

అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-బొమ్మనహాల్

ఈనెల 31వతేదీ నుంచి విశాఖలో నిర్వహించనున్న సిఐటియు అఖిల భారత జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు నాయకురాలు నాగమణి పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని దేవ గ్రామంలో హమాలీలతో కలిసి ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 24 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం బాధాకరమన్నారు. వీటివల్ల కార్మికులు ఆయా యాజమాన్యాలకు బానిసలుగా మారే విధంగా ఉన్నాయన్నారు. వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆయా అంశాలపై మహాసభల్లో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోనున్నట్లు తెలిపారు. కావున కార్మికులు పెద్దఎత్తున మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఓబులేసు, హమాలీలు పాల్గొన్నారు.

2,39,619 శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు

వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-పామిడి

మాట్లాడుతున్న వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి

గత వైసిపి హయాంలో 2,39,619 శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించినట్లు వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎద్దులపల్లి రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఇచ్చిన పోలీస్ ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం తామే ఇచ్చామనడం హాస్యాస్పదమన్నారు. గత జగన్ ప్రభుత్వంలో 2.31లక్షల శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. వైసిపి ఇచ్చిన ఉద్యోగాలను ప్రజలు గమనించాలన్నారు. అలాగే చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందించి లక్షల ప్రయివేటు ఉద్యోగాలు కల్పించారన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా చేసిన అభివృద్ధిని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి నాయకులు తాము చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి యూత్ విభాగం జిల్లా కార్యదర్శి సూరి, పామిడి అధ్యక్షులు పెద్దకాల్వ వినోద్, ఉపాధ్యక్షులు శివ రాథోడ్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

కంపోస్టు యార్డు ఏర్పాటు చేయొద్దని నిరసన

ప్రజాశక్తి-గుత్తి



విన్నవిస్తున్న జగనన్న కాలనీవాసులు

మండలంలోని నేమతాబాదు జగనన్న కాలనీ సమీపంలో కంపోస్టు యార్డు ఏర్పాటు చేయరాదని కాలనీవాసులు ఆందోళన చేశారు. సోమవారం మున్సిపల్, తహశీల్దార్ కార్యాలయాల ఎదుట జగనన్న కాలనీ వాసులు బైఠాయించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు షఫీ, రఘునాథరెడ్డి, సిపిఎం నాయకుడు సి.రమేష్, పట్టణ కార్యదర్శి నవీన్‌యాదవ్ మాట్లాడుతూ నేమతాబాదు జగనన్న కాలనీ సమీపంలో చెత్త డంపింగ్ యార్డు ఏర్పాటు చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారన్నారు. పట్టణంలోని మొత్తం చెత్త, వ్యర్థ పదార్థాలు తెచ్చి ఇక్కడ వేయడంతో దుర్వాసన తో పాటుగా అంటు వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని అన్నారు. కంపోస్టు యార్డు మరో ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు. కంపోస్టు యార్డు కోసం చూసిన స్థలంలో పార్కును ఏర్పాటు చేయాలని వారు కోరారు. కాలనీవాసులతో కంపోస్టు ఏర్పాటు చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్‌మియా, తహశీల్దార్ జి.పుణ్యవతికి వేర్వేరుగా వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

ధ్యానంతో ఏకాగ్రత పెరుగుదల

జెఎన్‌టియు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.వసుంధర

ప్రజాశక్తి-అనంతపురం

మాట్లాడుతున్న ఎస్.వసుంధర

ధ్యానం చేయడం వల్ల మనస్సుపై ఏకాగ్రతను పెంచుతుందని జెఎన్‌టియు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.వసుంధర సూచించారు. సోమవారం స్థానిక జెఎన్‌టియు విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం సెమినార్ హాలులో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కళ్యాణి రాధా ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధ్యానం అంటే మనస్సును ఏకాగ్రత చేయడం, ప్రశాంత పరచడం కోసం చేసే ఒక అభ్యాసం అన్నారు. కావున ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని చేసుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం కర్నూలు మమత హార్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ వారు ధ్యానం విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఓంప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని ఎడిసిసి బ్యాంకు ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసులు మాట్లడుతూ ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీ, పే స్కేల్, తదితర వాటికి సంబంధించి గతంలోనే జీవో విడుదల చేసినా అమలు చేయలేదన్నారు. కావున వెంటనే సంబంధిత జీవోను అమలు చేసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో అసోసియేట్ ప్రెసిడెంట్ పి..హనుమంతురెడ్డి, ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసులు, కోశాధికారి పి.హనుమంతురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం జరిగేనా.?

ప్రజాశక్తి-పుట్లూరు

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి రాఘవరెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించే సర్వసభ సమావేశం జరిగేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎందుకంటే గతవారంలో రెండుసార్లు కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో మంగళవారం సమావేశం ఉన్నట్లు అధికారులు తెలపడంతో ఈసారైనా సమావేశం జరుగుతుందా.. లేదా.. అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.

రక్తదానం విజయవంతంపై హర్షం



విలేకరులతో మాట్లాడుతున్న శైలజనాథ్

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

వైసిపి అధినేత జగన్ పుట్టినరోజు సందర్భంగా నార్పల మండల కేంద్రంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతంపై ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజనాథ్ హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న పుట్టినరోజు సందర్భంగా జగనన్న సైనికులు 760 మంది రక్తదానం చేసి చెరగని ముద్రవేశారన్నారు. ఇంతటి విజయవంతం కావటానికి కృషి చేసిన వైసిపి రాష్ట్ర పార్లమెంట్ కార్యదర్శి సత్యనారాయణ, నియోజకవర్గంలోని మండలాల కన్వీనర్లు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మంత్రులతో ఎమ్మెల్యే దగ్గుపాటి భేటీ

మార్కెట్ యార్డుపాటు నగరాభివృద్ధిపై చర్చ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మంత్రి అచ్చెన్నాయుడుతో మాట్లాడుతున్నఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్ నియోజకవర్గ అభివద్ధిపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజయవాడలో పలువురు మంత్రులను కలిశారు. ముందుగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడును కలిసి పలు అంశాలపై చర్చించారు. మార్కెట్ యార్డ్ లో ఉన్న సమస్యలను మంత్రి దష్టికి తీసుకెళ్లారు. ఇక్కడ రైతులకు మెరుగైన సేవలందించే విధంగా అభివద్ధి కార్యక్రమాలు చేయాలని కోరారు. పశువుల సంత, చీనీ మార్కెట్ తో పాటు ఇతర గోదాంల ఏర్పాటుకు సంబంధించి చర్చించగా.. మంత్రి అచ్చెన్నాయుడు సానుకూలంగా స్పందించారు. అన్ని అంశాలు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు పట్టణాభివద్ధి శాఖ మంత్రి నారాయణతో ఎమ్మెల్యే దగ్గుపాటి భేటీ అయ్యారు. నగరంలో ప్రస్తుతం జరుగుతున్న అభివద్ధి పనులు, డంపింగ్ యార్డ్, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీతో పాటు ఇతర అంశాల గురించి చర్చించారు. కొన్నిచోట్ల అభివద్ధి కార్యక్రమాలకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని కోరారు. వీటిపై మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించారు. అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివద్ధి విషయంలో ముఖ్యమంత్రితో పాటు మంత్రులు సానుకూలంగా ఉన్నారని.. త్వరలోనే కొన్ని కార్యక్రమాలు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

'తూమాటి దొణప్ప'కు నివాళి

ప్రజాశక్తి-అనంతపురం

దొణప్పకు నివాళులర్పిస్తున్న అతిథులు

బహుముఖ ప్రజ్ఞాశాలి, తెలుగు సాహితీ దిగ్గజం, పుట్టపర్తి సాయిబాబా 'ఉరవకొండ పండితుడు' అని పిలిపించుకున్న మేధావి తెలుగు విశ్వవిద్యాలయం మొట్టమొదటి ఉపకులపతి తూమాటి దొణప్ప విజ్ఞాన ఘని అని పలువురు వక్తలు కొనియాడారు. ఆచార్య తూమాటి దొణప్ప సాహిత్యం – సమాలోచన శత జయంతి ఉత్సవ నేపథ్యంలో సోమవారం నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని కామర్స్ సెమినార్ హాల్‌లో ఆచార్య జి.బాలసుబ్రమణ్యం అధ్యక్షతన జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అతిథి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ పూజారి పద్మశ్రీ మాట్లాడుతూ తూమాటి దొణప్ప లాంటి గొప్పవారు ఈ కళాశాలలో చదవడం కళాశాలతోపాటు అనంతపురం జిల్లాకు గర్వకారణమన్నారు. అలాంటి ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తూమాటి దొణప్ప కుమారుడు తూమాటి సుధాకర్, పగడాల చంద్రశేఖర్, ఆర్ట్స్ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు బి.హేమమాలిని, అంకే శ్రీనివాసులు, తెలుగు శాఖ అధ్యాపకులు జి.మాధవీలత, డాక్టర్ జోష్న, అంజన్‌రెడ్డి, నానీలు నాగేంద్ర, బత్తల అశోక్‌కుమార్, జూటూరు షరీఫ్, షేక్ రియాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుత్తి

ర్యాలీలో పాల్గొన్న పింఛనర్లు

తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని పెన్షనర్లు డిమాండ్ చేశారు. గుత్తి ఆర్ఎస్ లో సోమవారం పెన్షనర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని పెన్షనర్లు ర్యాలీ నిర్వహించారు. స్థానిక పెన్షనర్ల కార్యాలయం నుంచి పూలే విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం రైల్వే ఇనిస్టిట్యూట్ లో ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ కమిషన్ రికవరీ 15 ఏళ్ల నుంచి 12 ఏళ్ల వరకు కుదిరించాలన్నారు. పెన్షనర్ మరణించిన వెంటనే వారి కుటుంబానికి అదే నెలలో పెన్షన్ ఇవ్వాలన్నారు. ఎనిమిదవ వేతన సంఘం పెన్షనర్లకు కూడా అమలు చేయాలన్నారు. మెడికల్ అలాగెన్స్ రూ.1000 నుంచి రూ.5000 కు పెంచాలన్నారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, ఏడీఎంఈ సుంకన్న, జాన్ సాహెబ్, అధ్యక్షుడు ఆదినారాయణ, కార్యదర్శి పిడి ప్రకాష్, కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రీదేవి, ఎస్బిఐ ప్రతినిధులు నాగరాజు, కృష్ణయ్య, ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు చెల్లించండి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్-కలెక్టరేట్ ఎదుట గ్రామ పంచాయతీ కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

దీక్షల్లో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్

గ్రామ పంచాయతీ కార్మికులకు బకాయి పడ్డ వేతనాలు తక్షణమే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్‌వి.నాయుడు, ఎస్.నాగేంద్రకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగులు కార్మికుల యూనియన్ (సిఐటియు) అనుబంధం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. గ్రామ పంచాయతీ ఉద్యోగులు కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శివప్రసాద్ అధ్యక్షతన చేపట్టిన దీక్షలను సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్‌వి.నాయుడు, ఎస్.నాగేంద్రకుమార్‌లు, జిల్లా ఉపాధ్యక్షులు మన్నిల రామాంజినేయులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక పంచాయతీల్లో పారిశుధ్య, వీధిలైట్ల మరమ్మతులు, మంచినీరు, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లుగా పని చేస్తున్న కార్మికులకు వేతనాలు సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. రెండు నుంచి 8 నెలలు వరకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వేతనం తప్పా ప్రత్యామ్నాయ ఆర్థిక ఆధారం లేని కార్మికులకు జీతాలు ఇవ్వకుంటే ఎలా అని ప్రశ్నించారు. కుటుంబ పోషణ, పిల్లల ఫీజులు, వైద్యం, ఇంటి అద్దెలకు కార్మికులు పడరాని పాట్లు పడుతున్నారన్నారు. కార్మికులు ఇన్ని సమస్యల్లో ఉన్నా సంబంధిత పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఒక్క రోజు కూడా వీటి పరిష్కారంపై దృష్టి సారించలేదన్నారు. నియోజకవర్గం ఎమ్మెల్యేలు కూడా గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై ఒక్క రోజు కూడా అసెంబ్లీలో ప్రస్తావనే చేయకపోవడం బాధాకరం అన్నారు. మున్సిపాల్ కార్మికులకు ఇస్తున్నట్లుగా రూ.21 వేలు వేతనం గ్రామ పంచాయతీ కార్మికులకూ ఇవ్వాలన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించి పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామ పంచాయతీ ఉద్యోగులు కార్మికుల యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు టి.గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్‌లు మాట్లాడుతూ వేతనాలు చెల్లించేంత వరకు రిలే దీక్షలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగులు కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు మధు, కోశాధికారి నూర్‌బాషా, నాయకులు కుళ్లాయప్ప, నాగభూషణ, మూర్తి, నాగేంద్ర, పెద్దన్న, నరసింహులు, గంగన్న, చంద్ర, వేణు, లింగమయ్య, వెంకటేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటీకరణ ధోరణిని సాగనివ్వం

యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్‌కుమార్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప, ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య

ప్రభుత్వం సంస్కరణల మాటున ప్రభుత్వ విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ కార్పొరేటీకరణ నిర్ణయాలు అమలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్‌కుమార్ పేర్కొన్నారు. అనంతపురం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు అధ్యక్షతన జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అయినా ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించ లేదన్నారు. బోధనేతర పనులు రోజు రోజుకు పెంచడం అన్యాయంగా ఉందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్ బకాయిలు రూ.30 వేల కోట్లు ఉన్నాయన్నారు. రిటైర్ అయిన వారికి ఇప్పటికి గ్రాట్యూటీ ఎన్‌క్యాష్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. పిఆర్‌సికి నూతన కమిటీ వేయకుండా మీనమేసాలు లెక్కించడం బాధాకరం అన్నారు. పెడింగ్ డీఏలు కూడా ఇవ్వడం లేదన్నారు. సిపిఎస్‌పై ఎలాంటి నిర్ణయం ప్రకటించకుండా ప్రభుత్వం ఉందన్నారు. 2023 కంటే ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. ఎస్ఎస్‌సి విద్యార్థులకు హాలిడేస్‌లో తరగతులు మినహాయించాలన్నారు. ఎన్ఈపి 2020 రద్దు చేయాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఆఫీస్ బేరర్‌లు లింగమయ్య, రమణయ్య, రామప్ప చౌదరి, సరళ, రాఘవేంద్ర, జిల్లా కార్యదర్శులు రాముడు, సుబ్బరాయుడు, ఆడిట్ కన్వీనర్ చంద్రమోహన్ పాల్గొన్నారు.

యుటిఎఫ్ జిల్లా నూతన కమిటి ఎన్నిక

అధ్యక్షులుగా కోటేశ్వరప్ప, ప్రధాన కార్యదర్శిగా ఈశ్వరయ్య

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటిఎఫ్) అనంతపురం జిల్లా నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్, రాష్ట్ర ఆడిట్ మెంబర్ రమణయ్యల ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులుగా వై.వెంకటరామిరెడ్డి, అధ్యక్షులుగా వి.కోటేశ్వరప్ప, ప్రధాన కార్యదర్శిగా పి.ఈశ్వరయ్య, సహాధ్యక్షులుగా రామప్పచౌదరి, సరళ, కోశాధికారిగా రాఘవేంద్ర, జిల్లా కార్యదర్శులుగా అర్జున్, ప్రమీల, రవికుమార్, చంద్రమోహన్, రాముడు, శేఖర్, సంజీవ్, ఓబులేసు, రామాంజినేయులు, రాష్ట్ర కౌన్సిలర్లుగా గోవిందరాజులు, లింగమయ్య, దేవేంద్రమ్మ, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా గంగాధర్‌లను ఎన్నుకున్నారు.

పంట నమోదు చేసుకోండి

ప్రజాశక్తి-పుట్లూరు

రబీ–2025లో మండలంలో సాగు చేసిన పంటలను నమోదు చేసుకోవాలని ఏవో కాత్యాయని సోమవారం ఒక ప్రకటనలో కోరారు. పొలం పాస్ పుస్తకం, ఆధార్‌పత్రాలతో సంబంధిత గ్రామ వ్యవసాయ, ఉద్యాన అసిస్టెంట్‌ను సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని కోరారు.

పోలీసులకు సన్మానం

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

పోలీసులను సన్మానిస్తున్న దృశ్యం

ఇటీవల రాయదుర్గం ప్రాంతానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సైబర్‌నేరగాళ్ల చేతిలో నష్టపోయిన కేసులో ప్రతిభ కనబరిచి ఛేదించిన పోలీసు సిబ్బందిని సోమవారం స్థానిక పట్టణ పోలీస్‌స్టేషన్‌లో టిడిపి నాయకులు ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా ప్రతిభ కనబరిచిన డీఎస్పీ రవిబాబుతో పాటు సీఐ హరినాథ్, క్రైమ్ కానిస్టేబుల్ ఖాజాను దుశ్శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.కోట్లు విలువజేసే సైబర్ క్రైమ్‌లో ప్రమేయం ఉన్న నిందితులను చాకచక్యంగా పట్టుకుని బాధితునికి న్యాయం జరిగేలా చేయడం సంతోషకరమన్నారు. ఇలాంటి కేసులను ఛేదించిన పోలీసులను మరింత పోత్సహించేందుకే సన్మానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అచ్చువల్లి తిప్పేస్వామి, వెంకటేశులు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో భాష్యం విద్యార్థులు

ప్రజాశక్తి-అనంతపురం

విద్యార్థులతో భాష్యం యాజమాన్యం

నగరంలోని జీసస్‌నగర్‌లో ఉన్న భాష్యం విద్యాసంస్థల విద్యార్థులు రామ్‌నగర్‌లోని సురక్ష సేవా సమాజ్‌లో ఉన్న అనాథ వృద్ధులకు పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలకృష్ణ మాట్లాడుతూ భాష్యం స్కూల్లో మాత్రమే విలువలతో కూడిన విద్య, విద్యార్థి దశ నుండి సమాజ సేవ స్పృహను అలవర్చుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్‌ఛైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్‌రామ్, జిల్లా జడివో రవివర్మ, ప్రిన్సిపాల్ బాలకృష్ణ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమం పరిశీలన

పోలియో కార్యక్రమాన్ని తనిఖీ చేస్తున్న డిఎంహెచ్‌ఒ

ఆత్మకూరు : మండల కేంద్రంలో సోమవారం రెండో రోజు చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని డిఎంహెచ్‌ఒ ఇబి దేవి పరిశీలించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి చుక్కలు వేసే తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సబీహాసుల్తానా, భార్గవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శమీంతార, పిఎచ్ఎన్ సూర్యకళ, సూపర్‌వైజర్లు వెంకటరత్నమ్మ, మధుబాబు, ఫార్మాసిస్ట్ నసీమా, స్టాఫ్‌నర్స్ సుజాత, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

బొమ్మనహాల్ ఇన్‌ఛార్జి ఎంపిపిగా నాగరత్నమ్మ

ఇన్‌ఛార్జి ఎంపిపిని అభినందిస్తున్న నాయకులు

బొమ్మనహాల్ : కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఇన్‌ఛార్జి ఎంపిపిగా దర్గాహొన్నూరుకు చెందిన నాగరత్నమ్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అనంతరం ఎంపిడిఒ విజయభాస్కర్, తహశీల్దార్ మునివేలు, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ వెంకటరమణ, కార్యాలయ సిబ్బంది ఇన్‌ఛార్జి ఎంపిపికి శుభాకాంక్షలు తెలిపారు.

"కరెంటోళ్ల జనబాట"కు శ్రీకారం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

విద్యుత్ వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) "కరెంటోళ్ల జనబాట" పేరిట మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సోమవారం నాడు అనంతపురం కలెక్టరేట్ రెవెన్యూ భవనంలో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయడమే ధ్యేయంగా కరెంటోళ్ల జనబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం, శుక్రవారం విద్యుత్ శాఖలో కింది స్థాయి ఉద్యోగుల నుంచి ఉన్నతాధికారుల వరకు నిర్దేశిత గ్రామాల్లో పర్యటించాల్సి ఉంటుందన్నారు. 11 కేవీ లైన్లు, ఎల్టి లైన్లు, వ్యవసాయ విద్యుత్ లైన్ల పరిశీలన, కిందకు వేలాడే విద్యుత్ తీగలను సరిచేయడం, వాలిపోయే స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాల గుర్తింపు, మార్పు చేపట్టడం చేయాలన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలను గుర్తించడంతో పాటు విద్యుత్ చౌర్యాన్ని అరికట్టేందుకు కూడా కరెంటోళ్ల జనబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డీఈఈ, ఏఈ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మెచ్చేలా పనిచేస్తాం

ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

టిడిపి కూటమి ప్రభుత్వంలో తమకు కల్పించిన పదవులకు వన్నె తెచ్చేలాగా ప్రజలు మెచ్చి వారి హృదయాల్లో నిలిచిపోయాలా పని చేస్తామని రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం విజయవాడ మంగళగిరి ఫంక్షన్ హాల్‌లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవి బాధ్యతల కార్యక్రమంలో ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా హాజరై దిశా నిర్దేశం చేశారు. హక్కులు మాత్రమే కాదని బాధ్యతలు కూడా సమర్థవంతంగా నిర్వర్తించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించి వారి హదయాల్లో చిరస్థాయిగా నిలవాలని సూచించారు. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ పదవి బాధ్యత కార్యక్రమంలో అధినేత పవన్ కళ్యాణ్ సందేశం తమలో ఎంతో స్ఫూర్తిని నింపిందన్నారు. ఆయన అడుగుజాడల్లో సుపరిపాలన అందించే దిశగా తామందరం ఐకమత్యంగా పని చేస్తామన్నారు.



జనసేన సమావేశంలో పాల్గొన్న పత్తి చంద్రశేఖర్

ప్రజాశక్తి
మంగళవారం 23 డిసెంబర్ 2025

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

'ఉపాధి'పై కేంద్రం కుట్రలు

- నిర్వీర్యం చేసే చర్యలు మానుకోవాలి
- కూలీలకు నష్టం చేయడం దుర్మార్గం
- సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ
- కలెక్టరేట్ వద్ద కూలీలతో కలిసి ధర్నా

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

గ్రామీణ ప్రాంతాల్లో పేద కూలీలకు ఆర్థిక ఆసరగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనల పేరుతో నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తోందని, అత్యంత దుర్మార్గమైన ఈ చర్యలను మానుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన (వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్) బిల్లును నిరసిస్తూ పుట్టపర్తి కలెక్టరేట్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం నాడు ఆందోళన చేపట్టారు. దాదాపు రెండు గంటల పాటు ఆందోళనను కొనసాగించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదలకు అండగా ఉన్నా ఉపాధిని దూరం చేసే కుట్ర చేస్తోందన్నారు. కొత్త బిల్లు అమలైతే హక్కుగా ఉన్న ఉపాధి బిక్షగా మారే ప్రమాదం ఉందన్నారు. పని అడిగిన ప్రతి కూలీకి పని కల్పించాలనే 'చట్టబద్ధమైన హక్కు'ను రద్దు చేసి, స్కీమ్‌గా పరిమితం చేయడం ద్వారా కేంద్రం పేదలను వంచిస్తోందని వాపోయారు. బిల్లుల చెల్లింపు నుంచి కేంద్రం తప్పుకుని రాష్ట్రాలపై భారం మోపడం దుర్మార్గంగా ఉందన్నారు. ఈ పథకానికి నిధులను తగ్గిస్తూ క్రమంగా దీనిని నిర్వీర్యం చేసే కుట్రలను కేంద్రం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాప్, ఆధార్ అనుసంధానం (ఏబిపిఎస్) వంటి సాంకేతిక కారణాలతో ఏపీలో ఇప్పటికే 11 లక్షల మంది కూలీల పేర్లను తొలగించారన్నారు. ఇది చాలదన్నట్లు కొత్త నిబంధనలతో ఉన్న కూలీలను పథకానికి దూరం చేయాలని చూడడం విచారకరం అన్నారు. కేంద్ర ప్రభుత్వం తన కుట్ర పూరిత విధానాలను మానుకుని 'విబి గ్రామీణ' బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. పని దినాలను 200 రోజులకు పెంచి దినసరి వేతనాన్ని రూ. 600 ఇవ్వాలన్నారు. ఎన్ఎంఎస్ యాప్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిలోనే హాజరు తీసుకోవాలన్నారు. కేంద్రమే వందశాతం నిధులను కూలి బిల్లులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మొండిగా ఉపాధిని నిర్వీర్యం చేసే చర్యలు చేపడితే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జంగాలపల్లి పెద్దన్న, జిఎల్.నరసింహులు, ప్రాంతీయ కార్యదర్శి బ్యాల్ల అంజి, నాయకులు సాకే వెంకటేష్, పైపల్లి గంగాధర, బాబ్జాన్, అంకె ముత్యాలు, నాగరాజు, ఆజాం, మహిళా నాయకురాలు శ్రావణి, షబానా, రమాదేవి, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

రాళ్లపల్లి పంచాయతీని మార్చొద్దు

ప్రజాశక్తి - గుడిబండ

మండల పరిధిలోని రాళ్లపల్లి పంచాయతీని విభజన చేయకుండా యధావిధిగాకొనసాగించాలని ఆ పంచాయతీకి చెందిన ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ శ్రీధర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి లక్ష్మీనారాయణప్ప, మాజీ ఎంపీటీసీ నజీర్, డీలర్లు రియాజ్ ,జైపాల్, చంద్రప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ దాదు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మండుతున్న వంట నూనెలు

- రోజురోజుకు పెరుగుతున్న ధరలు
- ఎంఆర్‌పి, విక్రయానికి భారీ వ్యత్యాసం

వంటనూనెల ధరలు సలసలా మరిగిపోతున్నాయి. డిమాండ్ - సరఫరాను క్యాష్ చేసుకునేందుకు డీలర్లు, ఏజెన్సీలు, దుకాణదారులు ధరలను క్రమేణా పెంచేస్తున్నారు. సన్ ఫ్లవర్ ఆయిల్స్ ధరల్లో ఎక్కువ పెరుగుదల కనిపిస్తోంది. పామాయిల్ ధరలు స్వల్పంగా పెరుగుతున్నాయి. జీఎస్టీ మినహాయింపులు లేకపోవటంతో (పాత జీఎస్టీ 5 శాతం మాత్రమే) ప్రత్యేక తగ్గింపు ప్రయోజనాలు ఎవరికీ దక్కని పరిస్థితి ఏర్పడింది.

ప్రజాశక్తి-పెనుకొండ

పేదలు ఎక్కువగా వినియోగించేది పామాయిల్ ప్యాకెట్లు.లీటరు వంటనూనె ప్యాకెట్ నిబంధనల ప్రకారం నికర పరిమాణం 910 గ్రాములుగా ఉండాలి. దీనిని ప్యాకెట్ పై స్పష్టంగా కనిపించేలా ముద్రించాలి. అయితే ప్రస్తుతం 750, 790, 850 గ్రాముల పరిమాణంతో కూడిన ప్యాకెట్లు వస్తున్నాయి. వినియోగదారులు తెలుసు కోలేని విధంగా కంటికి కనిపించని విధంగా డిజిటల్ ప్రింటింగ్ వేస్తున్నారు. రూ.100కు అందుబాటులో ఉండే పామోలిన్ ప్యాకెట్ను మార్కెట్లోకి తీసుకొచ్చేందుకు వీలుగా డీలర్లు ఇలా చేస్తున్నారని చెబుతున్నారు. రిటైల్ గా విక్రయించే సందర్భంలో లీటరు ధరలను వసూలు చేస్తున్న సంఘటనలు ఉన్నాయి. పామాయిల్ ప్యాకెట్ల ఎమ్మార్పీ రూ.125 ఉండగా రూ.113–రూ.118 మధ్య విక్రయిస్తున్నారు. 790 ఎంఎల్ ప్యాకెట్ ఎమ్మార్పీ రూ.115 ఉండగా రూ.108కు విక్రయిస్తున్నారు. 750 ఎంఎల్ ప్యాకెట్ పై రూ.108 ఎమ్మార్పీ ఉండగా రూ.103కు విక్రయిస్తున్నారు. కొనుగోలుదారులను ఏమార్చుతూ సొమ్ము చేసుకుంటున్నారు.

సంక్రాంతిని దష్టిలో పెట్టుకుని డిమాండ్

సెప్టెంబరులో నిలకడగా ఉన్న వంటనూనెల ధరలు సంక్రాంతి సమీపిస్తున్న సమయంలో క్రమేణా పెరుగుతున్నాయి. దిగుమతి పేరుతో సన్ ఫ్లవర్ ఆయిల్ ధరలు అమాంతం పెంచేస్తున్నారు. డిమాండ్ ఎక్కువగా ఉండే సందర్భంలో సరఫరా తక్కువగా ఉందన్న వాదనలను తెరపైకి తెస్తూ ఏజెన్సీ నిర్వాహకులు, డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. దీనిని కప్పిపుచ్చుకోడానికి తెలివిగా రూపాయితో డాలర్ విలువ పెరిగిందన్న వాదనను తెస్తున్నాయి. సన్ ఫ్లవర్ నూనె ధర దిగుమతిపైనే ఆధారపడి ఉంటుంది. మలేషియా, రష్యా, ఉజ్బెకిస్తాన్ నుంచి సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతి అవుతుంది. ఈ క్రమంలో డాలర్లలో మనమేమీ డబ్బు చెల్లించట్లేదు. రూపాయిల్లోనే చెల్లిస్తున్న నేపథ్యంలో ధరల పెరుగుదలకు అవకాశమే లేదు. వ్యాపారులు ఈ వాదనలు తెలివిగా చెబుతున్నారు. డీలర్లు మాత్రం ఈ మాటలు చెప్పట్లేదు. పండుగల నేపథ్యంలో హోల్‌సేల్, రిటైల్ మార్కెట్ కు సరఫరా చేసే ఏజెన్సీలు ఉద్దేశపూర్వకంగా ఇలా ప్రచారం చేస్తున్నాయని పలువురు వ్యాపారులు చెబుతున్నారు.

పేద మధ్య తరగతి వర్గాల కు భారం..

పేద, మధ్యతరగతి వర్గాలు సన్‌ఫ్లవర్, పామాయిల్‌ను అధికంగా ఉపయోగిస్తారు. సన్ ఫ్లవర్‌ఆయిల్‌లో ఎక్కువగా ఫ్రీడమ్, ఫార్చ్యూన్, గోల్డ్రాప్ నూనెను వినియోగిస్తారు. ఈ నూనె ప్యాకెట్లపై సెప్టెంబరులో ఎమ్మార్పీ రూ.185 ఉండగా, ప్రస్తుతం అదే కొనసాగుతోంది. ఈ ఎమ్మార్పీపైనే సెప్టెంబరులో ఫ్రీడమ్ ఆయిల్ రూ.140, గోల్డ్ డ్రాప్ రూ.135కు విక్రయించారు. ప్రస్తుతం ఎమ్మార్పీ రూ.185 ఉండగా, హోల్‌సేల్ వ్యాపారుల వద్ద మాత్రం ఫ్రీడమ్ ఆయిల్ ను రూ.153కు విక్రయిస్తున్నారు. సూపర్ మార్కెట్లలో ఇంచుమించు అదే ధరను ప్రదర్శిస్తున్నారు. సెమీ హోల్‌సేల్ వ్యాపారులు రూ.155కు విక్రయిస్తున్నారు. రిటైల్లో ఇదే ఫ్రీడమ్, ఫార్చ్యూన్ ఆయిల్స్ రూ.160పైగా అమ్ముతున్నారు. మండల, గ్రామీణ స్థాయిలో ఇంకా పెంచి విక్రయిస్తున్నారు. మొత్తంగా సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటర్ ప్యాకెట్లపై రూ.10 నుంచి రూ.15 వరకు పెరుగుదల కనిపిస్తోంది. ఏజెన్సీలు, డీలర్లు ఉద్దేశపూర్వకంగా ధరలు పెంచుతున్నారని తెలుస్తోంది. ఈ ధరల పెరుగుదలకు చెప్పే కారణాలు మాత్రం తక్కువ పరిమాణంలో దిగుమతి, డాలర్ ప్రభావం అని చెబుతున్నారు.

జిఎస్‌టి తగ్గినా దిగిరాని ధరలు..

జీఎస్టీ తగ్గిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్భాటంగా ప్రచారం చేసినా ధరల్లో మాత్రం మార్పు కనపడలేదు. జీఎస్టీ తగ్గింపునకు ముందు ఏ ధరలు ఉన్నాయో అంతకంటే ఎక్కువ ధరలతో వంట నూనెలు అమ్ముతున్నారు. ప్రచార ఆర్భాటమే తప్ప అమలు చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ధరలు ఇలాగే కొనసాగితే సంక్రాంతి పండుగకు వంటనూనె ధరలు రూ.200కు చేరుకునే అవకాశం ఉందని పలువురు అంటున్నారు.

వంట నూనెను కొనలేక పోతున్నాం

వంటనూనె ధరలు మండుతున్నాయి. సన్‌ఫ్లవర్ ఆయిల్ రెండు నెలల క్రితం రూ.140 ఉంటే ప్రస్తుతం రూ.155 కు పెరిగి పోయింది. జిఎస్‌టి తగ్గింపుతో ధరలు తగ్గుతాయని ఆశించాం. ధరలు తగ్గకపోగా మరింత పెరగడంతో మాకు భారం పెరిగింది. నెలకు 6 లీటర్లు సన్‌ఫ్లవర్ ఆయిల్ ఉపయోగించే వాళ్లం. ధరలు పెరగడంతో మూడు లీటర్లు మాత్రమే కొనుగోలు చేస్తున్నాం. ధరల నియంత్రణకు ప్రభుత్వం చొరవ చూపాలి.

అర్చన గృహిణి, పెనుకొండ

గంజాయిని తరిమికొడదాం

కరపత్రాలు విడుదల చేస్తున్న ఎస్పీ, యుటిఎఫ్ నాయకులు, తదితరులు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

బావి భారత పౌరులైన విద్యార్థులను, యువకులను గంజాయి మహమ్మారి నుండి కాపాడి దేశ భవిష్యత్తుకు పునాదులు వేసే విధంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలని ఎస్పీ సతీష్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం పోలీస్ కార్యాలయంలోని ఎస్పీ చాంబర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గంజాయి మహమ్మారిని తరిమికొడదాం అనే కరపత్రాన్ని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు శెట్టిపి జయచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు జిల్లా కార్యదర్శులు నారాయణస్వామి , తాహిర్ వలి ,లక్ష్మీనారాయణ, నాయకులు బాబు ఆత్మీయ ట్రస్టు సభ్యులు, హర్షిత్ ప్రణవ్‌తో కలిసి ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒకప్పుడు కొన్ని వయసుల వారికి, కొన్ని వ్యవస్థలకే పరిమితమైన మత్తు పదార్థాలు ప్రస్తుతం యువతను విద్యార్థులను సైతం బానిసలుగా మార్చాయన్నారు. అందులో ప్రధానంగా గంజాయి ప్రధాన పాత్ర పోషిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న పిల్లలు సైతం గంజాయికి బానిసై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు.గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఇప్పటికే జిల్లాలో గంజాయి పై అవగాహన కల్పించే విధంగా పెద్ద ఎత్తున పాఠశాలలు, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా గంజాయి అమ్మకాలు లేదా అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు 1972 లేదా 112 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. శెట్టిపి జయ చంద్రా రెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగడంతోపాటు, దేశ భవిష్యత్తును కాపాడాల్సిన యువత ప్రస్తుతం గంజాయి మత్తుకు బానిసై వినాశకర దోరణల వైపు పయనిస్తోందని, దీనిని ప్రజలందరూ ముక్తకంఠంతో ఎదుర్కోవాలని తెలిపారు.సామాజిక స్పృహ కలిగిన సంఘమైన యుటిఎఫ్ భావి భారత పౌరులను గంజాయి మహమ్మారి నుంచి కాపాడడం కోసం రెండు లక్షల కరపత్రాలను ముద్రించి పంపిణీ చేయడం అభినందనీయమని ఎస్పీ తెలిపారు.

సైనికుల సంక్షేమానికి మెప్మా విరాళం

విరాళం అందజేస్తున్న మెప్మా సభ్యులు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

దేశ రక్షణలో ప్రాణాలొడ్డి సేవలందిస్తున్న సైనికుల సంక్షేమానికి శ్రీ సత్యసాయి జిల్లా మెప్మా శాఖ ద్వారా స్వయం సహాయక సంఘాలు ముందుకు వచ్చి దాదాపు రూ. నాలుగు లక్షల విరాళాన్ని అందజేశాయని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాలులో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ. పద్మావతి, అర్బన్ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు విజయలక్ష్మి, జిల్లా సమాఖ్య సెక్రటరీ పద్మావతి, మెప్మా సీఎంఎం కలిసి సైనికుల సంక్షేమ నిధికి సంబంధించిన చెక్కును జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణలో తమ ప్రాణాలను లెక్కచేయకుండా సేవలందిస్తున్న సైనికుల కోసం స్వయం సహాయక సంఘాలు ముందుకు వచ్చి విరాళం అందజేయడం అభినందనీయమన్నారు. మెప్మా శాఖతో పాటు స్వయం సహాయక సంఘాలు చూపిన ఈ సామాజిక బాధ్యత ఇతర ప్రభుత్వ శాఖలకు కూడా స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు. మెప్మా శాఖ ద్వారా అందిన విరాళాన్ని సైనిక సంక్షేమ నిధికి జిల్లా తరపున పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సైనికుల సంక్షేమ నిధికి విరాళాలు అందజేయడంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు, సంస్థలు, ఉద్యోగులు, వ్యాపారులు, ప్రజలు విరివిగా ముందుకు రావాలని, తద్వారా సత్యసాయి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలని కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మెప్మా సిబ్బంది, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల విభజనపై భిన్నాభిప్రాయాలు

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండలంలోని రెండు పంచాయతీలను విభజన చేయాలని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సోమవారం డిప్యూటీ ఎంపీడీవో ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి నరసింహమూర్తి సమక్షంలో గ్రామసభ నిర్వహించగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. నాగినేని చెరువు పంచాయతీలో ఎటువంటి అభ్యంతరాలు లేకుండా గ్రామసభ జరగగా, తుంగోడు గ్రామ పంచాయతీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పంచాయతీలో సుమారు 2379 మంది గ్రామ ప్రజలు ఉండగా ఇందులో 1954 మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం కావేటి నాగేపల్లి, కొలింపల్లి, కొనతట్టపల్లి, తుంగోడు, చిన్న బావయ్య పల్లి , కూగాటి మాని పల్లి ఆరు గ్రామాలు ఉండగా ప్రస్తుతం కొలింపల్లి, కొనతొట్టపల్లి, కావేటి నాగేపల్లి గ్రామాలను ఒక పంచాయతీగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో గ్రామసభ నిర్వహించగా గ్రామంలో సగభాగం ఆరు గ్రామాలు ఒకే పంచాయతీ ఉండాలని పెద్ద పంచాయతీకి నిధులు అధికంగా వస్తాయని అన్నారు. మరొక వర్గం పంచాయతీని విభజన చేయాలని చిన్న పంచాయతీలకు ప్రభుత్వం అందించే సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించడంలో సులభతరం అవుతుందని పంచాయతీ విభజన వల్ల ఆర్థిక రాజకీయ పరంగా లాభం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చాలకూరు సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, వైసిపి మాజీ కన్వీనర్ నారాయణరెడ్డి, సూర్య ప్రతాప్ రెడ్డి, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

జానకంపల్లిని బుక్కపట్నం పంచాయతీలో కలపాలి

ప్రజాశక్తి - బుక్కపట్నం

జానకంపల్లి గ్రామాన్ని బుక్కపట్నం మేజర్ పంచాయతీలో తిరిగి విలీనం చేయాలని బుక్కపట్నం పంచాయతీ గ్రామస్తులు సోమవారం కలెక్టర్ శ్యాం ప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ బుక్కపట్నం గ్రామ పంచాయతీ ఏర్పడినప్పటి నుంచి జానకంపల్లి, బుచ్చయ్య గారి పల్లి తదితర గ్రామాలు బుక్కపట్నం పంచాయతీలో కలిసి ఉండేవని 2019వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా, ప్రజా ప్రతినిధులను సంప్రదించకుండా నిబంధనలకు విరుద్ధ నిబంధనలకు అసంపూర్తిగా జానకంపల్లి గ్రామాన్ని బుచ్చయ్య గారి పల్లి గ్రామపంచాయతీలోకి విలీనం చేశారని అన్నారు. దీనివలన మేజర్ పంచాయతీకి సంబంధించిన రెవెన్యూ భూములు, తాగునీటి బోర్లు, ఆదాయ వనరులు బుచ్చయ్య గారి పల్లి పంచాయతీలోకి వెళ్లాయని దీంతో బుక్కపట్నం ఆర్థిక వనరులు,ఆర్థిక వనరులు ఆదాయ వనరులు లేక అభివృద్ధిని నోచుకోలేదని చెప్పారు. తిరిగి జానకంపల్లి గ్రామాన్ని బుక్కపట్నం పంచాయతీలోకి విలీనం చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి సాకే యశోద రాయుడు, సహకార సంఘ అధ్యక్షుడు చెన్నకృష్ణ, సయ్యద్ బాషా, జంగం వెంకటరాముడు, రామాంజనేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోస్టర్ విధానం పాటించని అధికారులపై చర్యలకు డిమాండ్

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

శ్రీ సత్య సాయి జిల్లాలోని అంగన్వాడి వర్కర్లు ఆయాల ఉద్యోగ నియామకంలో నోటిఫికేషనలో రోస్టర్ విధానానికి స్వస్తి పలికి వారి ఇష్టారాజ్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కొత్తచెరువుకు చెందిన ప్రదీప్ అనే వ్యక్తి కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం ప్రజా ఫిర్యాదుల వేదికలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. పుట్టపర్తి ఐసిడియస్ ప్రాజెక్టు లో 5 ఆయా పోస్టులకు నోటిఫికేషన్‌లో పొందు పరిచారనిఇందులో అన్ని పోస్టులు ఒకే కేటగిరి ఓసికి కేటాయించారని చెప్పారు. ఇది పూర్తిగా ప్రభుత్వ నియామాలకు, విధి విధానాలకు వ్యతిరేకమని అన్నారు. వాస్తవానికి మునుపటి నోటిఫికేషన్ ప్రకారం రోస్టర్ పాయింట్ 7 వద్ద నియామకాలు ఆగిపోయాయని, తదుపరి నియామకాలు రోస్టర్ పాయింట్ 8 నుండి మొదలై ఎస్టీకి,9–ఓసి కి 10–బిసి (బి)కి, 11 ఓసి కి కేటాయించాల్సి ఉందని అనానరు. అయితే అందుకు విరుద్ధంగా అన్ని పోస్టులు ఓ సి కే కేటాయించారని విమర్శించారు. అంతే కాక అంగన్వాడీ కార్యకర్తకు సంబంధించిన నోటిఫికేషన్ లో ప్రాజెక్టు ఏర్పడినప్పటి నుండి ఇది మొదటిది అయినప్పటికీ 20వ రోస్టర్ పాయింట్ అయిన బీసీ ఏకు కేటాయించారని తెలిపారు. పుట్టపర్తి మండల పరిధిలోని, పెద్ద కమ్మవారి పల్లి–1 ,కొత్తచెరువు కమ్మ పాలెం ,గూనిపల్లి, పాతదేవరపల్లి, గ్రామాల్లో రోస్టర్ విధానాన్ని పాటించకుండా అన్నింటినీ ఓసీలకే కేటాయించారని, పుట్టపర్తి మండలంలోని కప్పల బండ, కోవెలగుట్లపల్లి, గ్రామాల్లో ఆయా పోస్టులు ఎప్పటినుండో ఖాళీగా ఉన్నాయని వాటిని ఎందుకు ఖాళీలుగా చూపలేదని ఆయన ప్రశ్నించారు. ఇందుకు కారకులైన అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

మహాసభల కరపత్రం విడుదల

ప్రజాశక్తి - ఓబుల దేవర చెరువు

సీఐటీయూ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియు అఖిల భారత మహాసభల కరపత్రాన్ని సోమవారం ఏపి పౌర సరఫరాల సంస్థ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల సంస్థ గోడౌన్లలో పనిచేస్తున్న హమాలీలకు ప్రతినెల సకాలంలో వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల అన్‌లోడింగ్ ఛార్జీలు చెల్లించాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రతినెల 10వ తేదీ లోపు వాటర్ బిల్లులు ఇవ్వాలని, పనిచేసిన తర్వాత శుభ్రం చేసుకోవడానికి గోడౌన్ వద్ద నీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియూ ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రామ్మోహన్, ఆంజనేయులు, సివిల్ సప్లయ్ హమాలి యూనియన్ నాయకులు ఫక్రుద్దీన్, చంద్రాయుడు, రాము, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మ్యూటేషన్‌పై చర్యలకు వినతి

కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న బాధితులు

ప్రజాశక్తి - బుక్కపట్నం

మండలంలోని చుక్కలూరు పల్లె గ్రామంలో అక్రమంగా ముటేషన్ చేసిన భూమిని రద్దు చేసి తిరిగి తమ ఖాతాలో నమోదు చేయాలని బాధితులు కోరారు. ఈ మేరకు వారు సోమవారం స్థానిక తహశీల్దార్ నరసింహులు కు వినతిపత్రం అందజేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో చుక్కలూరు పల్లె గ్రామానికి చెందిన సీ ఎన్ హరినాథ్ రెడ్డి తోపాటు కుటుంబ సభ్యులు పుట్టపర్తి కలెక్టర్ తో పాటు స్థానిక తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ చుక్కలూరు పల్లె గ్రామంలో గత 60 సంవత్సరాల నుంచి తమ వారసుల నుంచి సంక్రమించిన ఆస్తి అయిన ఖాతా నంబరు 2010లో సర్వే నెంబరు 731లో 1.02 ఎకరాలు భూమి ఉండేదన్నారు. అయితే ఈ భూమిని తన కుమార్తె అయిన సీ ఎన్ రేవతి పేరుతో గిఫ్ట్ డీడ్ లో రిజిస్టర్ చేయించడం జరిగిందన్నారు. అయితే ఇటీవల రెవిన్యూ అధికారులు అక్రమంగా 696 ఖాతా లో0.50 ఎకరాలు వెబ్ ల్యాండ్ చేయడం జరిగింది అన్నారు. ఈ భూమిపై తమకున్న పూర్తి ఆధారాలను జిల్లా కలెక్టర్ కు వివరించడంతో ఆయన సానుకూలంగా స్పందించి తమ భూమిని తమకు మార్పించే విధంగా తహశీల్దార్‌ను ఆదేశించారు. దీంతో తహశీల్దార్‌నుకలిసి పూర్తి వివరాల అందజేసి తమకు న్యాయం చేయాలని కోరామన్నారు.

అర్హత గల ఆయాలకు ప్రమోషన్లు ఇవ్వాలి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

పదవ తరగతి పాసై ,పది సంవత్సరాలు సీనియార్టీ ఉన్న అర్హత గల ఆయాలకు వర్కర్ గా ప్రమోషన్ ఇవ్వాలని సిఐటియు నాయకులు కోరారు. ఈ మేరకు సిఐటియు గౌరవాధ్యక్షులు జి.ఎల్.నరసింహులు, పైపల్లి గంగాధర్, ముత్యాలు మాట్లాడుతూ హిందూపురం ప్రాజెక్టు పరిధిలోని చెరువు ముందరపల్లి అంగన్వాడి వర్కర్ పోస్టును అర్హత ఉన్న హెల్పర్ కు ఇవ్వకుండా నోటిఫికేషన్ లో కనపరచడం సరైనది కాదన్నారు. తక్షణమే వేకెన్సీ గా చూపించిన పోస్టును హోల్డ్ లో పెట్టి ఆ సెంటర్లో గత 15 సంవత్సరాల నుండి హెల్పర్ గా పనిచేస్తున్న గంగరత్నకు వర్కర్ గా ప్రమోషన్ ఇవ్వాలని కోరారు. అర్హత కలిగిన ఆయాలకు ప్రమోషన్ ఇవ్వాలనే నిబంధనను ఐసిడిఎస్ శాఖలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

పెనుకొండలో గణిత దినోత్సవం

ప్రజాశక్తి - కదిరి టౌన్

గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతిని పురస్కరించుకొని సోమవారం శ్రీ షిర్డీసాయి హైస్కూల్ పాఠశాల చైర్మన్, కదిరి డివిజన్ ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడు పసుపు లేటి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : స్థానిక ఆదర్శ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర శ్రీనివాస రామానుజన్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు బి వెంకట రమణారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మల్లికార్జున,కరస్పాండెంట్ మహేష్, ఉపాధ్యాయులు జి రాజశేఖర్ రెడ్డి, ప్రేమ్ కుమార్ రెడ్డి, వాణి, లీలావతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

పెనుకొండ టౌన్: నగర పంచాయతీ పరిధిలోని ఎంపీ యు పీ పాఠశాలలో సోమవారం శ్రీనివాస్ రామానుజం జయంతినిగణిత అధ్యాపకులు భారతమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా డీఎస్పీ ఇందిరా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రేణుకాదేవి, కానిస్టేబుల్ హుస్సేన్,పోతన్న,హెచ్ఎం నారాయణ స్వామి, గిరిమ్మ, కరుణ కుమారి, రేష్మ భాను, ఆనందమ్మ, నరేష్ కుమార్, బాబు, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని శాంతినికేతన్ పాఠశాలలో సోమవారం కరస్పాండెంట్ జె. శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన గణితశాస్త్రంకు సంబంధించిన ప్రాజెక్ట్ వర్క్స్ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: ధర్మవరం రూరల్ నాగలూరు వద్ద ఉన్న రూపా రాజా పిస్ ఎంఆర్ పాఠశాలలో సోమవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, విద్యార్థులు గణితానికి సంబంధించిన వివిధ నమూనాలు ప్రదర్శించారు,ఆ నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి, ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ మాట్లాడుతూ 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గణిత మేధావుల్లో ఒకడిగా ప్రసిద్ధిగాంచిన శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రములో చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును డిసెంబర్ 22 జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించిందన్నారు, ఉద్దండులే పరిష్కరించలేని గణిత సమస్యలను తన అపారమేధా సంపత్తితో చిటికలో పరిష్కరించి మన భారత దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పి ప్రశంసలందుకున్న గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు గణితం పట్ల ఉన్న భయాలన్నిటిని పక్కనపెట్టి గణితం నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రూపారాజాకృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ నరేష్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రొద్దం : మండలంలోనిఅన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా దొడగట్ట ప్రభుత్వ హైస్కూల్ నందు శ్రీనివాస రామానుజన్ 138 జయంతి వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్యసాయి భక్తాదులు దక్షిణాఫ్రికా దేశస్తులు సరస్వతి, గోవిందర్, వారి కుమారులు త్రివేణి గోవిందర్, త్రిలోచన్ గోవిందర్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పాఠశాల విద్యార్థులకు అవసరమైన బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతమ్మ, వెంకటస్వామి, పుల్లారెడ్డి, నాగార్జున, నవీన్ కుమార్, బాలయ్య, హరి ప్రసాద్, నరసింహులు, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : స్థానిక సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లింగారెడ్డి మాట్లాడుతూ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ అనిఅన్నారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి సుధాకర్ ఘనగిరి పాఠశాల కరస్పాండెంట్ ఇలియాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ఎంఇఒను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఓబుల దేవర చెరువు: స్థానిక వశిష్ట ఉన్నత పాఠశాలలో ఆపాఠశాల కరస్పాండెంట్ పిట్టా శివశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రాథమిక విద్యార్థులు తయారుచేసిన గణిత నమూనాలు ఆకట్టుకున్నాయి. గణిత ఉపాధ్యాయులు విన్నర్లును తయారుచేసిన గణిత నమూనాలను పరిశీలించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వశిష్ట స్కూల్ ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గోరంట్లలో దారుణ హత్య

ప్రజాశక్తి - గోరంట్ల

పట్టణంలోని రాజీవ్ కాలనీలో సోమవారం దారుణ హత్య జరిగింది. గ్రామపంచాయతీ కార్యాలయంలో ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న చంద్ర (40) అనే వ్యక్తిని ఇదే కాలనీలో నివాసం ఉంటున్న చాకలి నాగరాజు అనే వ్యక్తి సోమవారం మధ్యాహ్నం హత్య చేశాడు. చంద్ర తన నివాసంలో ఇంటి ముందర మంచం మీద నిద్రిస్తుండగా చాకలి నాగరాజు చంద్రపై దాడి చేసి కొడవలితోమెడను నరికాడు. ఈ ఘటనలో చంద్ర అక్కడికక్కడే మృతి చెందారు హత్య చేసిన నాగరాజును బస్టాండ్ వద్ద సిఐ శేఖర్ అదుపులోకి తీసుకున్నారు.

గర్భిణిపై దౌర్జన్యం

ప్రజాశక్తి - తనకల్లు

మండల పరిధిలోని ముత్యాల వారిపల్లిలో దారుణం చోటు చేసుకుంది. ఆదివారం రాత్రి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, జన్మదిన వేడుకల సందర్భంగా గ్రామంలోని వైసిపి కార్యకర్తలు టపాసులు కాలుస్తుండగా గర్భిణి సంధ్యారాణి అభ్యంతరం చెప్పింది. తాను గర్భిణి అని పక్కకు వెళ్లి టపాసులు కాల్చుకోవాలని సూచించింది. అయితే వారిలో కొందరు గర్భిణి అని కూడా చూడకుండా మహిళ గొంతు పట్టుకొని కడుపు మీద తన్నారని బాధితురాలు వాపోయింది. తీవ్రంగా గాయపడిన మహిళను కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గర్భిణిని పరీక్షించిన వైద్యులు బిడ్డ కదలికలు లేవని తెలిపారని బాధితురాలి కన్నీటి పర్యంతం అయ్యారు. గర్భిణిపై దాడి చేసిన అజయ్ అనే వ్యక్తిని పోలీసుల అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - కొత్తచెరువు

కొత్త చెరువులో టిడిపి నేత కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ తండ్రి వెంగన్న (93) మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర మృతుని కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే మండల కేంద్రానికి చెందిన టిడిపి నాయకుడు విజయ్ ఇటీవలే మృతిచెందిన నేపథ్యంలో మృతుని కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, రూరల్ కన్వీనర్ రామకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు, రాజు, సురేష్, హర్ష, భాషా, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - కదిరి అర్బన్

నియోజకవర్గంలోని అర్హులైన 22 మందికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సోమవారం స్థానిక ఆర్‌అండ్‌బి వసతిగృహంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సిఎం సహాయనిధి చెక్కులను అర్హులకు అందజేస్తున్నట్లు చెప్పారు.

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

మరమ్మతు పనుల పరిశీలన : కదిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో జరుగుతున్న భవన మరమ్మతు పనులను శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సోమవారం పరిశీలించారు. భవనానికి అవసరమైన వసతులన్నిటిని కల్పిస్తామని ఎమ్మెల్యే పోలీసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శివనారాయణ స్వామి, సిఐ నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి - కొత్తచెరువు

శ్రీ సత్యసాయి జిల్లా నుండి షూటింగ్ బాల్ క్రీడా పోటీలలో రాష్ట్రస్థాయి ఎంపికైన నలుగురు విద్యార్థులను శివ సాయి విద్యానికేతన్ వ్యవస్థాపకులు గడపర్తి ఆదిశేషప్ప, కరస్పాండెంట్ వేణుగోపాల్ అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎం మహిధర్ కుమార్ ఎం రిషికేశ్ చౌదరి, ముజామిల్, తన్మయి శ్రీచరణ్ ఎంపికయ్యారు. వీరిలో ఏం మహిధర్ కుమార్, రిషికేశ్ చౌదరి, రాష్ట్రస్థాయి పోటీల నుండి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని ప్రిన్సిపల్ జి కావ్య, పీఈటి అరవింద్ అధ్యాపకులు అభినందించారు.

తలుపుల ఎస్ఐగా చెన్నయ్య

ప్రజాశక్తి - తలుపుల

తలుపుల ఎస్ఐగా చెన్నయ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన కొద్దిరోజులు నల్లమాడ మండల ట్రైనీ ఎస్ఐగా పనిచేశారు.

బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి - తనకల్లు

మండల పరిధిలోని ఎగువ తొట్లి పల్లి కి చెందిన రిటైర్డ్ ఆర్ఐ కృష్ణారెడ్డి సోమవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత మండల అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, వెంకట రెడ్డి, యువ నాయకులు మబ్బు అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - గాండ్లపెంట

రైతుల సమస్యలను పరిష్కరించాలని గాండ్లపెంట సింగల్ విండో అద్యక్షుడు పి రామాంజులు రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం ఉమ్మడి జిల్లా అనంతపురం ఎడిసిసి చైర్మన్ కేశవరెడ్డిని కలిశారు. గాండ్లపెంట మండలం వెనుకబడిన ప్రాంతమని ఇక్కడి రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. రైతులకు కొత్త రుణాలు, ఎల్ టి రుణాలు, క్రాప్ రుణాలు, గోల్డ్‌లోన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది షామీర్ భాష, షాకీర్ తదితరులు పాల్గొన్నారు

రిషి విద్యాలయంలో డిజిటల్ ఫెస్ట్

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ధర్మవరం పట్టణంలోని బెంగళూరు రహదారి లో ఉన్న రిషి విద్యాలయంలో సోమవారం డిజిటల్ ఫెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి పలువురు అతిథులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. విద్యార్థులు రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వెబ్‌సైట్ డెవలప్‌మెంట్ వంటి విభాగాల్లో రూపొందించిన ప్రాజెక్టులను వివరించారు, ఈ సందర్భంగా డీన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక విద్య భవిష్యత్తు తరాలకు ఎంతో అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచుతాయని చెప్పారు. వేగంగా మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా పిల్లలను తయారు చేయడంతో పాటు భవిష్యత్తులో పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే విధంగా తయారు చేయడమే తమ ధ్యేయమని అన్నారు. ఇందుకు అవసరమైన మూలాలను ఇప్పటినుంచే మా పాఠశాలలో నేర్పిస్తున్నట్లు చెప్పారు. పాఠశాల హెడ్ మాస్టర్ కరణ్ స్వరూపా సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంపొందించుకోవడానికి డిజిటల్ ఫెస్ట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఇఒ రవీంద్ర, వైస్ ప్రిన్సిపల్ కల్యాణి, ఎఒ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన టిడిపి జిల్లా అధ్యక్షులు

ప్రజాశక్తి - చెన్నేకొత్తపల్లి

శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా నియమితులైన మడకశిర శాసనసభ్యుడు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడు ఎం.ఎస్. రాజు రామగిరి మండలం వెంకటాపురానికి సోమవారం వెళ్లి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. నూతన అధ్యక్షుడికి పరిటాల సునీత శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతం కోసం అందరం కలిసి కట్టుగా పని చేసి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో వంద శాతం స్థానాల్లో గెలిచేలా కృషి చేద్దామన్నారు. అనంతరం ఎం.ఎస్.రాజు పరిటాల ఘాట్ ను సందర్శించారు. అక్కడ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామగిరి ఎస్ఐ ప్రదీప్‌రాజ్ ఎంఎస్‌రాజును మర్యాదపూర్వకంగా కలిశారు.

ధర్మవరం ఎస్ఐగా ఉమాదేవి

ప్రజాశక్తి - ధర్మవరం

ధర్మవరం పట్టణ ఒకటో పట్టణ ఎస్ఐగా ఉమాదేవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికారు, అనంతరం ఉమాదేవి మాట్లాడుతూ ధర్మవరం లో శాంతి భద్రతల పరిరక్షణకి కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా ధర్మవరం రెండో పట్టణ స్టేషన్ ఎస్ఐ గా వీరేష్ బాధ్యతలని చేపట్టారు.

నేడు మండల మీట్

ప్రజాశక్తి - బుక్కపట్నం

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర హాజరుకానున్నారని చెప్పారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

భావితరాల భవిష్యత్తుకు పునాది

ప్రజాశక్తి - కదిరి టౌన్

భావితరాల ఉన్నత భవిష్యత్తుకు పునాది ఎస్టీ మేరీ స్కూల్ అని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. సోమవారం కదిరి రూరల్ మండలం మోటుకుపల్లి వద్ద ఉన్న ఎస్టీ మేరీ స్కూల్ రెండవ వార్షికోత్సవ సభకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు పునాదని విద్యార్థులకు క్రమశిక్షణ విలువలు ఇక్కడి నుండి పెంపొందుతాయని స్పష్టం చేశారు. అనంతరం యాజమాన్యం ఎమ్మెల్యే కందికుంటను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మేరీ స్కూల్ మెర్సీ, పవిత్ర, స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

ఎపిటిఎఫ్ హర్షం

ప్రజాశక్తి - కొత్తచెరువు

ఎపిటిఎఫ్ జిల్లా కమిటీలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వటం పట్ల ఆసంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం కొత్తచెరువు లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా కమిటీని ఎన్నుకోగా అందులో నలుగురు మహిళలకు ప్రాధాన్యత కల్పించారని ఆసంఘం నాయకులు చంద్ర, సాయి శివ, రామకృష్ణ, ఆది, బయన్న హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు గా ఉషారాణి, జిల్లా కార్యదర్శిగా భానుప్రియ, రాష్ట్ర కౌన్సిలర్‌గా సంగీత, కృష్ణవేణిని ఎన్నుకున్నారన్నారు.

జాతీయ స్థాయి జూడో పోటీలకు ధర్మవరం బాలికలు

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

జాతీయ స్థాయి జూడో పోటీలకు ధర్మవరానికి చెందిన బాలికలు ఎంపికయ్యారు. కర్నూల్ నగరంలో ఈ నెల 19 తేదీ కేవి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ మూడో అసోసియేషన్ క్యాడెట్ జూనియర్ రాష్ట్ర స్థాయి జూడో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొన్న ధర్మవరం ప్రభుత్వ బాలికల హైస్కూల్ విద్యార్థినిలు జి. యువ సంధ్యా, జి, సుస్మిత జాతీయ స్థాయికి ఎంపికైనట్లు హైస్కూల్ జూడో క్లబ్ స్టేట్ సెక్రటరీ వెంకట్ తెలిపారు.

మంత్రిని కలిసిన నాయకులు

ప్రజాశక్తి - పరిగి

అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను సోమవారం టిడిపి శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పరిగి హనుమప్ప మర్యాదపూర్వకంగా కలిశారు.తను గత 15 ఏళ్లుగా టిడిపి కోసం చేసిన కృషికి గుర్తించి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, పరిగి లక్ష్మణరావు,తెలుగు యువత వంశీ ఉన్నారు.

రెండోరోజు పల్స్ పోలియో

మడకశిర రూరల్ కదిరేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో సోమవారం ఇంటింటి పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ మంజులవాణి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నరేష్ సూపర్వైజర్ రాణి, శైలజ, భవ్య, అంగన్వాడి కార్యకర్త శ్రీదేవి, ఆశ వర్కర్ నాగమ్మ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యా విధానంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-హిందూపురం

నూతన జాతీయ విద్యా విధానంపై అటు అధ్యాపకులు ఇటు విద్యార్థులు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని రిసోర్స్ పర్సన్లు సూచించారు. స్థానిక ఎన్ఎస్ పి ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నూతన విద్యా విధానంపై సోమవారం అవగాహన సదస్సును నిర్వహించారు. రాష్ట్ర ఉన్నత విద్య కమిషనర్ ఆదేశాల మేరకు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రగతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తలుగా అనంతపురం ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ జితేంద్ర, పెనుకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఐక్యఏ సీ కోఆర్డినేటర్ డాక్టర్ యశోదారాణి హాజరై నూతన విద్యా విధానంలో వచ్చిన మార్పులపై అవగాహన కల్పించారు. డిగ్రీలో చేరబోయే ఇంటర్మీడియట్ విద్యార్థులకు డిగ్రీలో ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానంపై జూనియర్ అధ్యాపకులకు సరైన అవగాహన ఉన్నప్పుడే విద్యార్థులకు సరైన మార్గాన్ని చూపించవచ్చున్నారు. ధర్మవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా, ఉన్నత విద్యా విభాగం సిలబస్ రూపొందించారని, దీనిపై ప్రతి అధ్యాపకుడు అవగాహన పెంపొందించుకోవాలని చెప్పారు. ఈసందర్భంగా జూనియర్ అధ్యాపకులు అడిగిన పలు సందేహాలను వక్తలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.వెంకటేశులు, ఐ క్యు ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలక్ష్మి, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ. శ్రీధర్, హిందూపురం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనూరాధ, కొడిగెనహళ్లి ఏపీఆర్జేసీ ప్రిన్సిపాల్ జే. అనిల్ కుమార్ కళాశాల సిబ్బంది, జిల్లాలోని వివిధ జూనియర్ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ధర్మవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్

రూపొందించిన త్రిభుజాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

గణిత శాస్త్రంతోనే శాస్త్ర సాంకేతిక అభివృద్ధి

ప్రజాశక్తి-హిందూపురం

ప్రపంచం శాస్త్ర సాంకేతికంలో ఎంత అభివృద్ధి చెందుతున్నప్పటికి దానికి మూలం గణిత శాస్త్రమేనని ప్రభుత్వ మహిళా డిగ్రి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగతి, పాంచజన్య పాఠశాల అధ్యక్షులు శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని పాంచజన్య పాఠశాలలో గణిత దినోత్సవాన్ని పాఠశాల అధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతితిగా మహిళా డిగ్రి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగతి హాజరై గణిత శాస్త్రంలో బహుభుజి, పైథాగరస్ సిద్ధాంతం, కోణాలు, త్రికోణమితి యొక్క ప్రయోగాలు చతుర్భుజాలు మొదలైన గణిత పాఠ్యాంశాలపై చేసిన నమూనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రేటరి నందకుమార్, హెచ్‌ఎం గాయిత్రి, ఏఓ భాస్కర్, సూపరిండెంట్ విజయేంద్ర, ఏ హెచ్ ఎం లు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సు కోసమే రజని ట్రస్ట్ సేవలు

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

రజనీ ట్రస్ట్ సేవలు సమాజ శ్రేయస్సుకోసమే ఉన్నాయని ఆసంస్థ సభ్యులు వెంకటేష తెలిపారు. ధర్మవరం పట్టణం కేశవ నగర్ కి చెందిన జీవిత బ్రెయిన్ స్ట్రోక్ వ్యాధి తో ప్రస్తుతం బెంగుళూరు హాస్పిటల్ వైద్యం పొందుతున్నారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని సోషల్ మీడియా ద్వారా తెలిసిన వెంటనే సోమవారం రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో బత్తలపల్లి సతీష్ వారి మిత్రులు,ఆర్థిక సహకారంతో 25 కేజీల బియ్యం ప్యాకెట్టు ఒక నెలకు సరిపడే సరుకులు వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు కన్నా వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మావతి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ మల్లికార్జున, కేతా లోకేష్, చంద్రశేఖర్ రెడ్డి, రఘు,తదితరులు పాల్గొన్నారు.

పిఎబిఆర్ ద్వారా చెరువులకు నీరివ్వాలి

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

పీఏబీఆర్ కుడి కెనాల్ ద్వారా 49 చెరువులను నీటితో నింపాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ధర్మవరం ఆర్ డి ఓ కార్యాలయం ముందు సిపిఐ కార్యకర్తలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు, పీఏబీఆర్ కుడి కాలువ ద్వారా నియోజకవర్గం లోని బత్తలపల్లి, తాడిమర్రి చెరువులకు నీరు ఇవ్వాలని ప్రధాన డిమాండ్‌తో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో మహేష్‌కి సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, బత్తలపల్లి మండల కార్యదర్శి వెంకటేష్, తాడిమర్రి మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ప్రజల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తి కలెక్టరేట్లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి తమ సమస్యల పరిష్కారానికి అర్జీ సమర్పించడానికి వికలాంగులు, నడవలేని వారు రావడంతో కలెక్టర్ వెంటనే స్పందించారు. కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలు బయట , ఆవరణలో వేచి ఉన్నారన్న విషయం తెలుసుకున్న కలెక్టర్ తానే స్వయంగా వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని అర్జీలను స్వీకరించారు.

ఉద్యోగులు, పింఛనుదారులు ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి

పోస్టరు విడుదల చేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

రిటైర్డ్ అయిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కుటుంబ పింఛనుదారులు తమ జీవన ప్రమాణ ధ్రువీకరణ పత్రాలను 2026 జనవరి ఒకటో తేదీ నుంచి ఫిబ్రవరి నెలాఖరులోగా జీవన ప్రమాణ వెబ్ సైట్ లో ఆన్లైన్ ద్వారా సమర్పించాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చెప్పారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ హాలులో ఇందుకు సంబంధించిన ప్రచార ఫ్లెక్సీని ట్రెజరీ అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు, కుటుంబ పింఛనుదారులు తమ జీవన ప్రమాణ ధ్రువీకరణ పత్రాలను జీవన్ ప్రమాణ్ పోర్టల్ లేదా పింఛనర్ల వ్యక్తిగత సీఎఫ్‌ఎంఎస్ లాగిన్ లేదా ఏదైనా ఖజానా శాఖ కార్యాలయంలో సమర్పించవచ్చని సూచించారు. ఆధార్, మొబైల్, పీపీవో, బ్యాంకు ఖాతా నంబర్లు సరిచూసుకోవాలని చెప్పారు. ఫిబ్రవరిలో సమర్పించక పోతే ఏప్రిల్ ఒకటో తేదీన ఇచ్చే మార్చి నెల పింఛను నిలిపివేస్తారని తెలిపారుపేర్కొన్నారు. ఖజానా కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు అందుబాటులో ఉంచారని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఖజానా గణాంకాధికారి జి.నాగరాజరావు, ఎటిఒఎం పవిత్ర, ఎస్టిఒలు ధనుంజయ కుమార్, మాధవిలత, సిబ్బంది నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి చట్టం పేరు మార్చొద్దు

ప్రజాశక్తి-హిందూపురం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును యధావిధిగా కొనసాగించాలని ఆర్.ఎస్.పి.నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం రెవెన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్.సి.పి.జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.శ్రీనివాసులు, నాయకులు హనుమంతు, బాబు మాట్లాడుతూ, ఈ పథకం ప్రపంచంలోనే భారతదేశం లో అతిపెద్ద సామాజిక బాధ్యతగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రతి గ్రామంలో కూలీలకు పని హక్కుగాకల్పించడం జరిగిందని తెలిపారు. మోడీ ప్రభుత్వం ఈ నెల 16వ తేదీ దేశ పార్లమెంటులో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గర్ అండ్ ఆ జీవిక మిషన్ గ్రామీణ్ అనే పేరు మార్చాలని పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగిందని తెలిపారు. ఈ బిల్లు వల్ల పేదల పథకానికి మరణ శాసనం రాసినట్టేనని, పేదలకు పని లేకుండా చట్టాన్ని నీరు కార్చినట్టేనని విమర్శింఆరు. పేద కూలీలను కాపాడే విధంగా పాత పథకాన్ని కొనసాగించాలని ఆర్.ఎస్.పి. డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.పి. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో.... మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును యధావిధిగా కొనసాగించాలని డిమాండ్‌తో సిపిఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ఆందోళన చేసి, రెవిన్యూ అధికారికి వినతిని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారుతి రెడ్డి, డి బాబు, చౌలూరు రవికుమార్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

పోలియో చుక్కలు తప్పక వేయించాలి

ప్రజాశక్తి-అనంతపురం

కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని భారత జాతీయ వినియోగదారుల హక్కుల కౌన్సిల్ జాతీయ అధికార ప్రతినిధి పేరూరు బాలకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం అనంతపురం రైల్వేస్టేషన్‌లో పలువురు చిన్నారులకు బాలకృష్ణ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రపంచ ఆరోగ్య సంస్థ 2014లోనే భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా ప్రకటించిందన్నారు. పొరుగు దేశాలైన పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్‌లో వైరస్ ప్రభావం ఇంకా ఉండటంతో భారత్ అప్రమత్తంగా ఉందన్నారు. రాష్ట్రంలో చివరి కేసు 2008లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో నమోదైందన్నారు. పోలియో మహమ్మారిని దేశం నుండి పూర్తిగా తరిమికొట్టేందుకు 1995 నుండి నేషనల్ ఇమ్యునైజేషన్ డే నిర్వహిస్తున్నారన్నారు.

రామగిరి ఎస్ఐగా ప్రదీప్‌రాజ్

ప్రజాశక్తి-రామగిరి

రామగిరి ఎస్ఐగా ప్రదీప్‌రాజ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.అనంతరం వెంకటాపురంలోని ఎమ్మెల్యే నివాసంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-రామగిరి

మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ శాఖ విశ్రాంతి భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు బాధితులకు సిఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఆయా మండలాలు, గ్రామాల ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత చెక్కులను పంపిణీ చేశారు.

నూతన కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి-హిందూపురం

వివిధ కారణాలవల్ల వాయిదా పడుతూ వచ్చిన మేళాపురంలో ఉన్న మసీద్-ఎ-కౌసర్‌కు 25 ఏళ్ల తర్వాత సోమవారం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. జామియా మసీద్ మత పెద్దలు సమావేశమై హాజరైన సభ్యులతో చర్చించి సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముతవల్లి గా ఇనాయతుల్లా, సాని ముతవల్లిగా సనావుల్లా, కార్యదర్శిగా జియావుల్లా, సంయుక్త కార్యదర్శిగా నూరుల్లా, కోశాధికారిగా పి. అబ్దుల్ మజీద్ ఖాన్, సంయుక్త కోశాధికారిగా ఇర్ఫాన్ లతో పాటు కమిటీ సభ్యులుగా రహమతుల్లా సాబ్, అష్రఫ్ వలీ సాబ్, షఫీవుల్లా సాబ్, అహ్మద్, జియా, కలీం, అస్లాం సాబ్, అక్రమ్ సాబ్, తౌసీఫ్, హబీబుల్లా సాబ్, ముస్తఫా సాబ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు ముతవల్లి అస్లాం, సాని ముతవల్లి ఉమర్ ఫారూక్, జామియా మస్జిద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పాత కమిటీ స్థానంలో నూతన కమిటీని అధికారికంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ ప్రతినిధులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

కాలువల నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం మున్సిపల్ పరిధిలోని శ్రీకంఠాపురం, ధర్మపురంలో సోమవారం నూతన కాలువల నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే హిందూపురం అభివృద్ధి దిశగా వెళ్తుందని తెలియజేశారు. గుత్తేదారులు నాణ్యతలో రాజీ పడకుండా త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మంజుల, దుర్గా నాని, అంజి, సాగునీటి అధ్యక్షులు వెంకటేష్, మురళి దేశాయ్, శివ, తిమ్మరాజు, ప్రసాద్, టైలర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుల హర్షం

ప్రజాశక్తి -గుడిబండ

శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును అధిష్టానం నియమించడం పట్ల గుడిబండ మండలం తిమ్మాలాపురం గ్రామానికి మడకశిర మార్కెట్ డైరెక్టర్ గౌరమ్మ జయన్న హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలుగుదేశం పార్టీ కి మడకశిర నియోజకవర్గం ప్రజలకు చేసిన సేవలను అధిష్టానం గుర్తించి ఈ అవకాశం కల్పించిందని చెప్పారు.

అధికారులతో ఎమ్మెల్యే సమావేశం

ప్రజాశక్తి-రామగిరి

మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ శాఖ విశ్రాంతిభవనంలో సోమవారం రామగిరి, కనగానపల్లి చెన్నేకొత్తపల్లి మండలాల ఎంపీడీవోలు పంచాయతీ సెక్రటరీలతో ఎమ్మెల్యే పరిటాల సునీత సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామాలలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి, వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు.

IN THE COURT OF THE IIIrd ADDL. JUNIOR CIVIL JUDGE (EXCISE COURT) ANANTAPURAMU
O.S No: 1401/2019

Between:
Vetti Varaprakash ...**Plaintiff**
And
Attar Rasool Bee and others ...**Defendants**

NOTICE TO THE DEFENDANT NO:2

D2: Attar Begum D/o Late Attar Jaffer Sab, R/at D.No.14-656, PRT Street, Dharmavaram, Anantapuram Dist. Now at Sri Satya Sai Dist.
పై నెంబరు కేసులో 2వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 30-01-2026వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. కావున ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(By Order of the Court)
Syed Mahamoob Jan, Advocate, Dharmavaram
S.P.Parameswar, Neelam Anjaneyulu
Advocates, Anantapuramu.
Cell No: 9441950736, 9177943320, 9441765129

IN THE COURT OF THE IIIrd ADDL. JUNIOR CIVIL JUDGE (EXCISE COURT) ANANTAPURAMU
I.A.No:734/2019 in O.S No: 1401/2019

Between:
Vetti Varaprakash ...**Petitioner / Plaintiff**
And
Attar Rasool Bee and others
...**Respondents/ Defendants**

NOTICE TO THE RESPONDENT NO:2

R2: Attar Begum D/o Late Attar Jaffer Sab, R/at D.No.14-656, PRT Street, Dharmavaram, Anantapuram Dist. Now at Sri Satya Sai Dist.
పై నెంబరు కేసులో 2వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తము 30-01-2026వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. కావున ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(By Order of the Court)
Syed Mahamoob Jan, Advocate, Dharmavaram
S.P.Parameswar, Neelam Anjaneyulu
Advocates, Anantapuramu.
Cell No: 9441950736, 9177943320, 9441765129

అంగన్వాడీ హెల్పర్‌కు ఉద్యోగోన్నతి కల్పించాలి : సిఐటియు

ఐసిడిఎస్ కార్యాలయం ముందు వినతిని ప్రదర్శిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

చిలమత్తూరు మండలం చెరువు ముందర పల్లి అంగన్వాడీ వర్కర్ పోస్టు ఖాళీని రద్దుచేసి అక్కడే విధులు నిర్వహిస్తున్న హెల్పర్‌కు ఉద్యోగోన్నతికల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్పీ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో వినతిని అందించడానికి జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నాయకులు ఐసిడిఎస్ కార్యాలయానికి వెళ్లారు. అయితే ఐసిడిఎస్ సిడిపిఓ అందుబాటులో లేకపోవడంతో ఫోన్లో చర్చించి, వినతిని అక్కడ ఉన్న సిబ్బందికి అందించడానికి వెళ్లారు. అయితే అక్కడ ఉన్న సిబ్బంది వినతిని తీసుకోవడానికి నిరాకరించారు. దీంతో వారు వినతిని కార్యాలయం ముందు నిలబడి ప్రదర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ, ఐసిడిఎస్ కార్యాలయంలో రాజకీయ ఒత్తిళ్లు విపరీతంగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగానే రాజ్యాంగబద్ధంగా న్యాయం కోసం కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిని అందించడానికి వస్తే ఆ వినతిని సైతం తీసుకోకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదనిఅన్నారు. వాస్తవానికి చిలమత్తూరు మండలం చెరువు ముందర పల్లి గ్రామంలో అంగనవాడి వర్కర్ గా పనిచేస్తున్న లలితను రాజకీయ వత్తిళ్ల మేరకే విధులకు రాకుండా ఐసిడిఎస్ అధికారులే అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అంగన్వాడీ వర్కర్ లలిత ఈనెల ఆరవ తేదీ వరకు అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు చేసిందన్నారు. ఇప్పటివరకు వర్కర్ ను తొలగించిన విషయం అధికారులు ఆమెకు తెలపలేదన్నారు. ఏమీ చేయకుండానే అధికార పార్టీ నాయకుల చేతుల్లో కీలుబొమ్మలా ఐసిడిఎస్ అధికారులు వ్యవహరించడం తగదన్నారు. వెంటనే ఖాళీని రద్దుచేసి, అర్హురాలైన హెల్పర్‌కి ఉద్యోగోన్నతికల్పించాలన్నారు. అదేవిధంగా ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ తో పాటు ఐసిడిఎస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు శోభారాణి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రాము తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి-హిందూపురం

చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పేర్కొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ పాలిటెక్నిక్ కళాశాలల కు సంబంధించి గేమ్స్, స్పోర్ట్స్ మీట్ ను సోమవారం ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమన్నారు. క్రీడల వల్ల మానసిక ప్రశాంతత తో పాటు శారీరక దృఢత్వం ఉంటుందన్నారు. అదే విధంగా క్రీడలను అభ్యసనం చేయడం వల్ల క్రమశిక్షణ, పట్టుదల పెరుగుతాయన్నారు. ప్రతి విద్యార్థిని తమకు అనుభవం ఉన్న క్రీడలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని రాణించాలన్నారు. ఈ దిశగా తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలను ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి నాయుడు వివరించారు.

జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభిస్తున్న చైర్మన్

యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - రొద్దం

యుటిఎఫ్ మండల నూతన కమిటీని సోమవారం ఏర్పాటు చేశారు. పెనుకొండ గవర్నమెంట్ హై స్కూల్‌లో జిల్లా కార్యదర్శి ఈ నారాయణస్వామి మరియు జిసి నరేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రొద్దం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. గౌరవ అధ్యక్షులుగా టీ రమేష్ బాబు, అధ్యక్షులుగా సానిపల్లి గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా కురుబ మారుతి, కోశాధికారిగా ఎం నరేష్, ఉపాధ్యక్షులుగా ఫిదాయతుల్లా, శేషాద్రి,అదనపు ప్రధాన కార్యదర్శులుగా వి అశోక్ కుమార్, ఎం ముత్యాలప్ప, మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పి వినోద్ కుమార్, సిపిఎస్ మండల కన్వీనర్ ఎన్ అశోక్ కుమార్, మండల ఆడిట్ కమిటీ కన్వీనర్ ఆర్. చిన్న వెంకటేశులును ఎన్నుకున్నారు. అదే విధంగా మండల కార్యదర్శులుగా నరసింహప్ప,జి కాశి, ప్రభాకర్, జయచంద్ర,ఎం ఆర్. చంద్రమౌళి, పరమేష్, సురేంద్ర, టీ రమేష్, ప్రభాకర్ రెడ్డి, నాగార్జునని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమబంలో నాయకులు జి.రమేష్, ఓబులేసు, పోతులయ్య, సత్యమయ్య, మహేష్, హరి ప్రసాద్, కుళ్లాయప్ప, రామకృష్ణ, శ్రవణ్, కుమార్ రామాంజప్ప తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం : ఎస్పీ

డిఎస్‌పి, సిఐలకు సూచనలు ఇస్తున్న జిల్లా ఎస్‌పి

ప్రజాశక్తి-హిందూపురం

నేరాలను కట్టడి చేయడంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమని ఎస్పి సతీష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లను ద్విచక్ర వాహనంలో పర్యటిస్తు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతు సీసీ కెమెరాలు ఉండడం వల్ల నేరస్తుల్లో భయం పెరిగి ప్రజల్లో భద్రత పట్ల భరోసా ఉంటుందన్నారు. పట్టణంలోని వివిధ ప్రదాన కూడల్లల్లో, ఇతర ప్రదాన ప్రదేశాల్లో పోలీస్ శాఖ తరపున సీసీ కెమెరాలను పోలీసులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటితో పాట ప్రదాన సర్కిల్స్‌లో, ఇతర వానిజ్య భవనాల వద్ద ఏర్పాటు చేసిన మొత్తం 250 సీసీ కెమోరాల ద్వారా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంలో సిబ్బంది పరిశీలన చేస్తున్నారన్నారు. సీసీ కెమోరాలను ఏర్పాటు చేయడంతో చోరీలు, గొడవలు, రోడ్డు ప్రమాదాల వంటి ఘటనల్లో నిందితుల కదలికలను గమనించి కేసులను త్వరగా ఛేదించవచ్చన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని దీనిని అదిగమించడానికి మరో మూడు నెలల్లో ప్రదాన కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా సబ్ డివిజన పరిధిలోని రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని. గంజాయి రవాణా, విక్రయించే వారిపై నిఘా ఏర్పాటు చేసి తరచూ తనిఖీలు నిర్వహించి గంజాయిని సమూలంగా రూపుమాపేందుకు చర్యలు తీసుకోవాలని. అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్ట వేయాలని డిఎస్‌పితో పాటు సిఐలకు ఎస్‌పి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి మహేష్, సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, జనర్దాన్ తో పాటు ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.

డ్రోన్ కెమోరాలు అందజేత : పోలీస్ శాఖ వినియోగించేందుకు రూ.4లక్షలు విలువ చేసే డ్రోన్ కెమోరాలను జిల్లా ఎస్పి సతీష్ కుమార్‌కు లేపాక్షి శ్రీ దుర్గా పాపనాశేశ్వర వీరభద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమనందన్ అందించారు. ఈ సందర్భంగా రమానందన్‌ను ఎస్‌పి అభినందించారు.

జిల్లాలో పట్టుపరిశ్రమ అభివృద్ధికి చర్యలు : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి - పుట్టపర్తిరూరల్

పట్టు రైతులు, రీలర్ల ఆదాయం పెంపే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమనిజిల్లాలో పట్టు పరిశ్రమను మరింత అభివృద్ధి చేసి పట్టు రైతులు, రీలర్ల ఆర్థిక స్థితి మెరుగుపడేలా ప్రభుత్వ శాఖల సమన్వయంతో పటిష్ట చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో పట్టు రైతులు (సెరికల్చర్ రైతులు), రీలర్లు ,అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో పట్టు సాగు విస్తీర్ణం, పట్టు గూళ్ల ఉత్పత్తి, రీలింగ్ ప్రక్రియ, మార్కెటింగ్ పరిస్థితులు, ధరల హెచ్చుతగ్గులు, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పట్టు రైతులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. షెడ్డుల యూనిట్ ధరను రూ.10 లక్షలకు పెంచాలని, ఉపాధి హామీ పథకం ద్వారా షెడ్డులకు సబ్సిడీ కల్పించాలని, యాంత్రీకరణ పథకం ద్వారా మినీ ట్రాక్టర్లు, టిల్లర్లు, బ్రష్ కట్టర్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే షెడ్డులకు సింగిల్ ఫేజ్ కరెంటు, సోలార్ హీటర్లు అందించాలని, పెండింగ్‌లో ఉన్న పట్టు గూళ్ల ఇన్సెంటివ్‌లను వెంటనే విడుదల చేయాలని కోరారు. రీలర్లు మాట్లాడుతూ రీలింగ్ యూనిట్లను కేటగిరీ 4లోనే కొనసాగించి విద్యుత్ ఛార్జీలు తక్కువగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, రీలింగ్ యంత్రాలకు సంబంధించి జీఎస్టీ మాఫీ కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న సిల్క్ ఇన్సెంటివ్‌లను వెంటనే మంజూరు చేయాలని, ధర్మవరం, హిందూపురం, కదిరిలో రీలర్లకు ప్లాట్లు కేటాయించాలని, వర్కింగ్ క్యాపిటల్ కోసం బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పట్టు పరిశ్రమ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన రంగమని పేర్కొన్నారు. రైతులు నాణ్యమైన పట్టు ఉత్పత్తి సాధించే దిశగా శాస్త్రీయ పద్ధతులు అవలంభించాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులు, రీలర్లకు ప్రభుత్వం ద్వారా అందే పథకాలు సమర్ధవంతంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో పట్టు పరిశ్రమ శాఖ జాయింట్ డైరెక్టర్ శోభారాణి, డ్వామా పీడీ విజయ్ ప్రసాద్, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, పరిశ్రమల శాఖ నాగరాజు, సిబ్బంది, పట్టు రైతులు, రీలర్లు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో బలం నిరూపించాలి : టిడిపి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే విధంగా వచ్చే ఎన్నికల్లో నిలబడే పార్టీ అభ్యర్థుల విజయానికి టిడిపి సైనికులకు మండల కన్వీనర్లు, కార్యదర్శులు రథసారథులుగా పనిచేయాలని టీడీపీ సీనియర్ నాయకులు పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి బాధ్యులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన టిడిపి మండల అధ్యక్షులు కార్యదర్శులతో అమరావతిలోని మంగళగిరి టిడిపి పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. క్షేత్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు కార్యదర్శులు కమిటీ సభ్యులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థుల విజయానికి నాంది పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు కార్యదర్శులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పల్లె రఘునాథరెడ్డి

విద్యార్థినిని అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది, తదితరులు

రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు 'గుండుమల' విద్యార్థులు

ప్రజాశక్తి - మడకశిర టౌన్

రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు మండలంలోని గుండుమల పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు జిల్లా స్థాయిలో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొన్న పదవ తరగతి విద్యార్థి జీ చరణ్ తేజస్విని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పంచాయతీ మాజీ సర్పంచి, పాఠశాల కమిటీ చైర్మన్ రఘునాథ్ సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు సుకన్య, చంద్రమోహన్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - మడకశిర టౌన్

ఈనెల 28న మడకశిరలో నిర్వహించే యుటిఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు భూతన్న, జిల్లా కార్యదర్శి నరసింహప్ప కోరారు. ఈ సందర్భంగా వారు స్థానిక సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ భవనంలో జిల్లా మహాసభల పోస్టర్‌ను శ్రీనివాస్, భాస్కర్‌తో కలసి సోమవారం విడుదల చేశారు.

కేజీబీవీలో బదిలీలు

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండల కేంద్రంలోని పాపిరెడ్డిపల్లి సమీపంలో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో పనిచేసే నలుగురు సిబ్బందిని బదిలీ చేసినట్లు ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షణ సత్య సాయి జిల్లా డైరెక్టర్ దేవరాజ్ నుండి సోమవారం ఉత్తర్లు వెలువడినట్లు స్థానిక మండల విద్యాధికారులు తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది మధ్య ఉన్న విభేదాలు, విద్యార్థుల ఫిర్యాదులు, మంత్రి పర్యటనలో సిబ్బంది వైఫల్యాలు, తల్లిదండ్రుల వరస ఫిర్యాదులు నేపథ్యంలో ఉన్నత అధికారులు చర్యలు తీసుకున్నారు. పది సంవత్సరాలు పైబడి పనిచేస్తున్న ఎస్ఓ అనితను చిలమత్తూరు కు, చిలమత్తూరులో పనిచేస్తున్న ఎస్ఓ సునీతను సోమందేపల్లికి ఒకేషనల్ ఇన్స్ట్రక్చర్ వనిత రొద్దం పాఠశాలకు అక్కడ పనిచేస్తున్న నాగమణి సోమందేపల్లికి బదిలీ చేశారు. హెడ్ కుక్ శారదమ్మ జగరాజుపల్లికి అక్కడ పనిచేస్తున్న లలితమ్మను సోమందేపల్లికి, స్వీపర్ రత్నమ్మ మ

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని సత్యనారాయణ పేటకు చెందిన అంజి గత కొంత కాలంగా బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకొన్న నిమ్మకాయల రాము, డి ఆర్ జి శ్రీకాంత్ సోమవారం వారధి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.15వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర, మల్లెపూల మధు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.ఏదిగుబ్బకు అక్కడ పనిచేస్తున్న లక్ష్మీ బాయ్ ని సోమందేపల్లికి బదిలీ చేశారు.

చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - రొద్దం

రొద్దం గ్రామంలో సోమవారం అనంతశక్తి సొసైటీ ఆధ్వర్యంలో సీఈఓ లావణ్య అధ్యక్షురాలు సుశీల ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు, మహాశక్తి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని పంచాయతీలకు సమన్యాయం చేయాలి

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండలంలోని అన్ని పంచాయతీలకు సమన్యాయం చేసి అభివృద్ధి చేయాలని కూటమి నాయకులు కోరారు. ఈ మేరకు వారు సోమవారం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపిడిఓకు అందజేశారు. మండలంలో ఉండే పంచాయితీలను బైఫరకేషన్ ప్రజల అభిప్రాయం ప్రకారం చేయాలన్నారు. పంచాయతీలకు దగ్గరగా ఉండే గ్రామాలను పంచాయతీలోకి విలీనం చేయాలని జనాభా దామాషా ప్రకారం అన్ని పంచాయితీలను సమాంతరంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ బాబు, ప్రభాకర్, నరసింహ యాదవ్, సోముల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రూరల్ సిఐగా సునీత

ప్రజాశక్తి - ముదిగుబ్బ

ముదిగుబ్బ రూరల్ సిఐగా సునీత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అదే విధంగా పట్నం ఎస్ఐగా మహమ్మద్ అర్షద్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు.

ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి - గోరంట్ల

మండలంలోని గంగాదేవి పల్లి గొల్లపల్లి కాగానపల్లి చిన్నారపల్లి గ్రామాలకు ప్రత్యేక గ్రామపంచాయతీని ఏర్పాటు చేయాలని కోరుతూ ఆయా గ్రామాల ప్రజలు కోరారు. ఈ మేరకు వారు సోమవారం ఎంపీడీవో కమల బాయ్‌కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామాలు బూదిలి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నాయన్నారు. బూదిరి సచివాలయానికి వెళ్లడానికి తమ గ్రామాలు దూరంగా ఉన్నాయని తమ గ్రామాలకు గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని కోరారు .

మండల కన్వీనర్‌కు సన్మానం

ప్రజాశక్తి - నల్లచెరువు

తెలుగుదేశం పార్టీ నల్లచెరువు మండల కన్వీనర్ గా రెండవసారి ఎన్నికైన కన్వీనర్ రాజశేఖర్ బాబును పలువురు నాయకులు సోమవారం సన్మానించారు. మండల కేంద్రంలోని మాజీ ఎంపీపీ తాటిచెర్ల మహబూబ్ సాబ్ మిల్లులో టిడిపి నాయకులు. కార్యకర్తలు కన్వీనర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వెలుగు కార్యాలయంలో శాఖ సిబ్బంది కన్వినర్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మాబుసాబ్, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ ఎద్దుల అంజనప్ప, వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు దేరంగుల తిరుపాల్, గిలీట్ శంకర్, నాగరాజు, వెంకటరమణ, ఇ.ఆనంద్, ఆంజనేయులు, రామంజులు, శ్రీనివాసులు, బయప్ప, అంజినేయులు, కృష్ణమూర్తి, దేరంగుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి ప్రాజెక్టు పరిధిలోని ఖాళీగా ఉన్న అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఒ రాధిక కోరారు. ఈ మేరకు ఆమె సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. .ఎన్ పి కుంట మండలంలో టి యం మాను, ఎదురుదొన, పి కొత్తపల్లి, తలుపుల మండలం కొవ్వూరు వాండ్లపల్లి, కదిరి మండలంలో జామియా మసీదు,కొలిమి ఏరియాలలో అంగన్వాడి సహాయకురాల పోస్టులు ఖాళీ ఉన్నాయని చెప్పారు. ఈనెల 30 వరకు అభ్యర్థులు తమ దరఖాస్తులను ప్రాజెక్టు కార్యాలయంలో అందజేయాలని కోరారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి 'కరెంటోళ్ల జనబాట'

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

జిల్లాలో ప్రజల విద్యుత్ సమస్యలను నేరుగా గుర్తించి వేగంగా పరిష్కరించాలనే లక్ష్యంతో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కొత్తగా ప్రారంభించిన "కరెంటోళ్ల జనబాట" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ అధికారికంగా ప్రారంభించారు. పుట్టపర్తి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ఈ కార్యక్రమానికి సంబం ధించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్క రించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యుత్ శాఖ సిబ్బంది ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్దేశిత గ్రామాలు, వార్డులలో క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టి, విద్యుత్ సరఫరా లోపాలు, సాంకేతిక సమస్యలు, ప్రజల ఫిర్యాదులను గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న చిన్నచిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్, డిఆర్ఒ సూర్యనారాయణ రెడ్డి, ఎస్డిసి రామసుబ్బయ్య, ఆర్డీవో సువర్ణ, విద్యుత్ శాఖ ఎస్ ఈ సంపత్ కుమార్, విద్యుత్ శాఖ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టరు విడుదల చేస్తున్న కలెక్టర్

శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు

గాండ్లపెంట : శాంతి భద్రతలపై పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ సుమతి తెలిపారు. ఈ మేరకు ఆమె సోమవారం గాండ్లపెంట ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఆమడగూరు నుంచి బదిలీపై వచ్చిన ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలకు మహిళల భద్రతకు, మండలంలోని శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు నాయకులు సహకరించాలని కోరారు. నూతన ఎస్ఐకి స్థానిక పోలీసులు తిరుమలరెడ్డి, గంగాధర్, నరసింహ, భాష, అనూష సిబ్బంది స్వాగతం పలికారు